RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషణనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 74 | బుధవారం 15 జులై 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



బద్రీనాథ్ ఆలయ విరాళాల

## అక్రమాల కేసులో తొలి అరెస్ట్

2

బద్రీనాథ్ ఆలయ విరాళాల లెక్కింపులో అవినీతి జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమాల కేసులో ఉత్తరాఖండ్ పోలీసులు బద్రీనాథ్ -- కేదార్‌నాథ్ టెంపుల్ కమిటీ చైర్మన్ మాజీ వ్యక్తిగత సహాయకుడు (పీఏ), సస్పెండ్ అయిన అధికారి ప్రమోద్ నౌటియాల్‌ను తొలి అరెస్ట్ చేశారు.




2

భోజ్‌శాల వివాదంపై

## రోజువారీ విచారణకు సిద్ధం: సుప్రీం కోర్టు

మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో ఉన్న చారిత్రక భోజ్‌శాల-కమాల్ మౌలా మసీదు సముదాయం వివాదంపై సుప్రీంకోర్టు తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యవహారం అత్యంత సున్నితమైనదని పేర్కొంది. సమస్యకు వేగవంతమైన పరిష్కారం కోసం అవసరమైతే రోజువారీ విచారణ నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపింది.



2

రామ్ మందిర్ సీఈఓ

## రేసులో మాజీ ఐపీఎస్ అధికారి అమితాబ్ ఠాకూర్!

అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌కు మొట్టమొదటి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (జజుూ) నియామక ప్రక్రియ ఇప్పుడు దేశవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ ప్రతిష్ఠాత్మక పదవి కోసం ఉత్తరప్రదేశ్ కేడర్‌కు చెందిన మాజీ ఐపీఎస్ అధికారి అమితాబ్ ఠాకూర్ దరఖాస్తు చేసుకోవడంతో ఈ రేసు మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.



తెలంగాణ అభివృద్ధి

# విమానాశ్రయాలు అవసరం

- వరంగల్ విమానాశ్రయం ఆకృతిలో కాకతీయ సంస్కృతికి పెద్దపీట
- రెండు ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి కేంద్రమంత్రి సహకరిస్తున్నారు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆ స్ఫూర్తి కొనసాగుతోంది...
- విమానాశ్రయాల పనులు 2028, జూన్ 2వ తేదీ నాటికి పూర్తి
- కేంద్ర ప్రభుత్వ సహకారానికి అవసరమైన చర్చలు చేపడుతున్నాం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

వరంగల్ విమానాశ్రయం ఆకృతిలో కాకతీయ సంస్కృతికి పెద్దపీట వేస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో చర్చించామని తెలిపారు. రెండు ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి కేంద్రమంత్రి సహకరిస్తున్నారని వెల్లడించారు. దేశ జనాభాలో 2.50 శాతం జనాభా ఉన్న తెలంగాణ.. 5 శాతం జీడీపీ వాటా కలిగి ఉందని చెప్పుకొచ్చారు. ఈరోజు (మంగళవారం) ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుని కలిశారు. ఈ సందర్భంగా మీడియాతో సీఎం మాట్లాడారు.

వార్త 2లో




తెలంగాణలో

## సర్ గడువును పొడిగించండి..



తెలంగాణలో ప్రత్యేక సమగ్ర సవరణ సర్ గడువును పొడిగించాలంటూ ఈసీకి మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఈరోజు(మంగళవారం) మంత్రి పొన్నం నేతృత్వంలో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డిని కాంగ్రెస్ ప్రతినిధుల బృందం కలిసింది. ఈ సందర్భంగా తెలంగాణలో ూ×= గడువు పొడిగించాలని కాంగ్రెస్ నేతలు వినతి చేశారు. ఓటరు నమోదు ప్రక్రియకు మరింత సమయం ఇవ్వాలన్నారు.

వార్త 2లో



2

హెచ్ఎండీఏ చీఫ్

## ఇంజినీర్ నివాసంలో ముగిసిన సోదాలు.. భారీగా ఆస్తులు గుర్తింపు: ఏసీబీ

రక్తం ప్యాకెట్లతో

## రాజకీయం అవసరం లేదు..



బీఆర్ఎస్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ మరోసారి విరుచుకుపడ్డారు. ఈరోజు(మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. రక్తం ప్యాకెట్లతో రాజకీయం చేయాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్‌పై మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందే కాళేశ్వరం కుంగిపోయిందని తెలిపారు. కాళేశ్వరం కూలడానికి కారణం బీఆర్ఎస్ అని ఆరోపించారు.

వార్త 2లో

ఉడాన్ పథకం మరో పదేళ్లు

## పొడిగిస్తున్నాం: రామ్మోహన్

2



ఉడాన్ పథకాన్ని మరో పదేళ్లు పొడిగిస్తున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. రూ.30 వేల కోట్లతో 100 కొత్త ఎయిర్‌పోర్టులు, 200 హెలిపోర్టులే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు.

## ఆ రెండు పార్టీలకు సింగరేణి బంగారు బాతు: కిషన్ రెడ్డి

హైదరాబాద్:

సింగరేణిలో ఎవరికి దొరికినది వారు దోచుకుంటున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. సింగరేణిని బిఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు బంగారు బాతుగా చూస్తున్నారని అన్నారు. సింగరేణి భరోసా యాత్ర బిజెపి రామగుండం చేరుకుంది. ఈ యాత్రలో కిషన్ రెడ్డి, రాష్ట్ర ముఖ్యనేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సింగరేణికి విద్యుత్ బకాయిలు ఇవ్వడం లేదని, మాజీ సిఎం కెసిఆర్ ప్రభుత్వం



రూ.25,900 కోట్లు అప్పులు చేసి వెళ్లిపోయిందని కిషన్ రెడ్డి విమర్శించారు. ఆ అప్పులు ఎవరు తీరుస్తారో కెసిఆర్ చెప్పాలని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సిఎం రేవంత్ రెడ్డి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కేంద్రం గుర్తుకు రాలేదా? అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు.

# బద్రీనాథ్ ఆలయ విరాళాల అక్రమాల కేసులో తొలి అరెస్ట్

ఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

బద్రీనాథ్ ఆలయ విరాళాల లెక్కింపులో అవినీతి జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమాల కేసులో ఉత్తరాఖండ్ పోలీసులు బద్రీనాథ్ -- కేదార్‌నాథ్ టెంపుల్ కమిటీ (దీఖుజ) చైర్మన్ మాజీ వ్యక్తిగత సహాయకుడు (పీఏ), సస్పెండ్ అయిన అధికారి ప్రమోద్ నౌటియాల్‌ను తొలి అరెస్ట్ చేశారు. డెహ్రాడూన్‌లోని అతడి నివాసంలో చమోలి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం విచారణ నిమిత్తం అతడిని బద్రీనాథ్‌కు తరలించారు. నిందితుడిని కోర్టులో హాజరుపర్చి పోలీసు కస్టడీ కోరనున్నట్లు అధికారులు తెలిపారు. జులై 2వ తేదీన ఆలయ కానుకల లెక్కింపు సమయంలో భారీగా అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు రావడంతో పోలీసులు, ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు విచారణ ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజీ పరిశీలనలో ప్రమోద్ నౌటియాల్ నగదు లెక్కింపు గది నుంచి తన వ్యక్తిగత కార్యాలయానికి పలుమార్లు వెళ్లినట్లు గుర్తించారు. ఈ కేసు విచారణలో రూ.500, రూ.100 నోట్ల కట్టలు, బంగారు, వెండి నాణేలు, శాలిగ్రామ శిలలను దాచిపెట్టినట్లు అతనిపై ఆరోపణలు ఉన్నాయి. ఆలయ విరాళాల నిర్వహణకు సంబంధించిన నిబంధనలను, పద్ధతులను పూర్తిగా ఉల్లంఘించినట్లు దీఖుజ అంతర్గత నివేదికలో కూడా ప్రాథమికంగా పేర్కొంది. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ ప్రభుత్వం సీరియస్ అయింది. ఈ క్రమంలోనే గర్వాల్ డివిజనల్ కమిషనర్ నేతృత్వంలో ముగ్గురు సభ్యులతో ఉన్నతస్థాయి విచారణ కమిటీని ఏర్పాటు చేసి పూర్తిస్థాయి దర్యాప్తునకు ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా ఉండగా, కేదార్‌నాథ్ ఆలయ నిధుల వినియోగంలోనూ అక్రమాలు వెలుగుచూశాయి. వీఐపీల వసతి, భోజనాల పేరిట నిబంధనలకు విరుద్ధంగా నిధులు విడుదల చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఈ వ్యవహారంలో మాజీ మేనేజర్, ఇన్‌చార్జ్ అధికారి, మాజీ సీఈఓలపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఆదేశించింది. మరోవైపు తన సస్పెన్షన్, ఎఫ్ఐఆర్‌ను సవాల్ చేస్తూ ప్రమోద్ నౌటియాల్ ఉత్తరాఖండ్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణ జులై 16వ తేదీన జరగనుంది.

# భోజ్‌శాల వివాదంపై రోజువారీ విచారణకు సిద్ధం: సుప్రీంకోర్టు

ఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో ఉన్న చారిత్రక భోజ్‌శాల-కమాల్ మౌలా మసీదు సముదాయం వివాదంపై సుప్రీంకోర్టు తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యవహారం అత్యంత సున్నితమైనదని పేర్కొంది. సమస్యకు వేగవంతమైన పరిష్కారం కోసం అవసరమైతే రోజువారీ విచారణ నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపింది. అలాగే హిందూ, ముస్లిం వర్గాలు సంయమనం పాటించాలని, ఈ అంశంపై ఎలాంటి ఉద్రిక్తతలకూ తావివ్వొద్దని సూచించింది. భోజ్‌శాల సముదాయాన్ని సరస్వతి దేవి ఆలయంగా పేర్కొంటూ మధ్యప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ముస్లిం పక్షం దాఖలు చేసిన అప్పీళ్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా ఈ కేసు అత్యంత సున్నితమైనదని, కోర్టు చేసే ప్రతి వ్యాఖ్యను జాగ్రత్తగా పరిశీలించాల్సి ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. ప్రస్తుతం అమల్లో ఉన్న ప్రార్థనల వ్యవస్థను కొనసాగించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందిఈ కేసును 10 నుంచి 15 రోజుల్లో తగిన ధర్మాసనం ముందు ఉంచుతామని, తుది విచారణ ప్రారం భమైన తర్వాత అవసరమైతే ప్రతిరోజూ విచారణ నిర్వహించి వీలైనంత త్వరగా వివాదానికి పరిష్కారం చూపేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించింది ధార్‌లోని భోజ్‌శాల సముదాయం చాలా కాలంగా వివాదాస్పదంగా ఉంది. హిందూ వర్గాలు దీనిని వాగ్దేవి సరస్వతి ఆలయంగా పేర్కొంటుండగా, ముస్లిం వర్గాలు దీనిని కమాల్ మౌలా మసీదుగా చెబుతున్నాయి. ప్రస్తుతం ఈ సముదాయం పురావస్తు శాఖ పర్యవేక్షణలో ఉంది. ఈ ప్రాంగణంలో నిర్దిష్ట రోజుల్లో హిందువులు పూజలు చేస్తుండగా, శు క్రవారం నాడు ముస్లింలు నమాజ్ నిర్వహిస్తున్నారు.

# రామ్ మందిర్ సీఈఓ రేసులో మాజీ ఐపీఎస్ అధికారి అమితాబ్ ఠాకూర్!

అయోధ్య/న్యూఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌కు మొట్టమొదటి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (జజూా) నియామక ప్రక్రియ ఇప్పుడు దేశవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ ప్రతిష్ఠాత్మక పదవి కోసం ఉత్తరప్రదేశ్ కేడర్‌కు చెందిన మాజీ ఐపీఎస్ అధికారి అమితాబ్ ఠాకూర్ దరఖాస్తు చేసుకోవడంతో ఈ రేసు మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. అమితాబ్ ఠాకూర్ 1992 బ్యాచ్‌కు చెందిన యూపీ కేడర్ ఐపీఎస్ అధికారి.

### వివాదాస్పద నేపథ్యం.. ఐపీఎస్ నుంచి రాజకీయాల వైపు

నిర్బంధ పదవీ విరమణ: పలు శాఖాపరమైన విచారణలు, క్రమశిక్షణా ఫిర్యాదుల నేపథ్యంలో, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఆయన సర్వీసులో కొనసాగడానికి 'అనర్హుడు' అని పేర్కొంటూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మార్చి 23, 2021న ఆయనకు నిర్బంధ పదవీ విరమణ (జశీఎజూబశ్రీంశీతీఎ =వ్ఱతీవఎవత్) కల్పించింది. సాధారణంగా అయితే ఆయన 2028 వరకు సర్వీసులో ఉండాల్సి ఉంది. రాజకీయ రంగప్రవేశం: పదవీ విరమణ తర్వాత ఆయన 'అధికార్ సేన' అనే కొత్త రాజకీయ పార్టీని స్థాపించారు. 2022 యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించినప్పటికీ, చివరి నిమిషంలో ఆయన వెనక్కి తగ్గారు.

### అమితాబ్ ఠాకూర్ డిమాండ్

'ట్రస్ట్ ఖాతాలను కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (జూా+) ఎప్పుడూ ఆడిట్ చేయలేదని, ఇది ఒక స్వతంత్ర సంస్థ అని ట్రస్ట్ చెబుతోంది. ప్రజల్లో నమ్మకాన్ని పునరుద్ధరించడానికి ట్రస్ట్ తన పత్రాలు, వార్షిక నివేదికలు, ఆర్థిక నివేదికలను బహిరంగంగా ప్రజల ముందు ఉంచాలి' అని



అమితాబ్ ఠాకూర్ డిమాండ్ చేశారు. కాగా, భక్తుల కానుకల దొంగతనం/దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలు రావడంతో రామాలయ ట్రస్ట్‌పై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో పారదర్శకతను పెంచడానికి, పరిపాలనను బలోపేతం చేయడానికి ట్రస్ట్ ఓ ప్రొఫెషనల్ సీఈఓను నియమించాలని నిర్ణయించింది. ట్రస్ట్ ట్రెజరర్ గోవింద్ దేవ్ గిరి మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు జరగకుండా నిరోధించడానికి, సంస్థాగత జవాబుదారీతనాన్ని పెంచడానికి అనుభవజ్ఞుడైన అధికారి అవసరం ఉందని స్పష్టం చేశారు.

# తెలంగాణ అభివృద్ధి కోసం విమానాశ్రయాలు అవసరం

వరంగల్ విమానాశ్రయం ఆకృతిలో కాకతీయ సంస్కృతికి పెద్దపీట

రెండు ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి కేంద్రమంత్రి సహకరిస్తున్నారు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆ స్ఫూర్తి కొనసాగుతోంది...

విమానాశ్రయాల పనులు 2028, జూన్ 2వ తేదీ నాటికి పూర్తి

కేంద్ర ప్రభుత్వ సహకారానికి అవసరమైన చర్చలు చేపడుతున్నాం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి



వరంగల్ విమానాశ్రయం ఆకృతిలో కాకతీయ సంస్కృతికి పెద్దపీట వేస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయిడుతో చర్చించామని తెలిపారు. రెండు ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి కేంద్రమంత్రి సహకరిస్తున్నారని వెల్లడించారు. దేశ జనాభాలో 2.50 శాతం జనాభా ఉన్న తెలంగాణ.. 5 శాతం జీడీపీ వాటా కలిగి ఉందని చెప్పుకొచ్చారు. ఈరోజు (మంగళవారం) ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుని కలిశారు. ఈ సందర్భంగా మీడియాతో సీఎం మాట్లాడారు.

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆ స్ఫూర్తి కొనసాగుతోంది...

తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలంటే అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన విమానాశ్రయాలు అవసరమని సీఎం తెలిపారు. ఈ రెండు విమానాశ్రయాల పనులు 2028, జూన్ 2వ తేదీ నాటికి పూర్తి చేసి ఆ రోజు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఉద్ఘాటించారు. కేంద్ర ప్రభుత్వ సహకారానికి అవసరమైన చర్చలు చేపడుతున్నామని వివరించారు. అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సహకార స్ఫూర్తి కొనసాగుతోందని తెలిపారు. పార్లమెంట్ సమావేశాల సమయంలో ఢిల్లీ వచ్చి కేంద్రమంత్రులను కలుస్తానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# తెలంగాణలో సర్ గడువును పొడిగించండి..

### ఈసీకి మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణలో ప్రత్యేక సమగ్ర సవరణ సర్ గడువును పొడిగించాలంటూ ఈసీకి మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఈరోజు(మంగళవారం) మంత్రి పొన్నం నేతృత్వంలో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డిని కాంగ్రెస్ ప్రతినిధుల బృందం కలిసింది. ఈ సందర్భంగా తెలంగాణలో ూ×= గడువు పొడిగించాలని కాంగ్రెస్ నేతలు వినతి చేశారు. ఓటరు నమోదు ప్రక్రియకు మరింత సమయం ఇవ్వాలన్నారు. అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో ఓటరు సవరణ ప్రక్రియ నత్తనడకన నడుస్తోందన్నారు. హైదరాబాద్‌లో కేవలం 21% ఓటరు సవరణే పూర్తయిందని చెప్పారు. ఇంకా 10 రోజుల గడువు మాత్రమే ఉందన్నారు. అది సరిపోదని.. సర్ గడువును పొడిగించాలని కోరారు. హైదరాబాద్‌లో 4,500 పోలింగ్ స్టేషన్లలో ప్రక్రియ నత్తనడకన ఉందని మంత్రి వెల్లడించారు. బూత్ స్థాయి అధికారులు(దీూా) ఇళ్లకు రావడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాలు సరిగా ఇవ్వడం లేదని ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. అర్హత కలిగిన ఒక్క ఓటు కూడా పోకూడదని చెప్పుకొచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు పార్టీ క్యాడర్ చురుకుగా పనిచేయాలని సూచించారు. ఓటు లేకపోతే ప్రభుత్వ పథకాలు రావనే ప్రచారం కూడా జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ నివాసంలో ముగిసిన సోదాలు.. భారీగా ఆస్తులు గుర్తింపు: ఏసీబీ

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బచ్చు రవీందర్ నివాసంలో సోదాలు ముగిశాయని ఏసీబీ డీఎస్పీ మజీద్ అలీఖాన్ వెల్లడించారు. ఈ సోదాల్లో అతని వద్ద ఆదాయానికి మించిన అక్రమ ఆస్తులు భారీగా గుర్తించినట్లు తెలిపారు. సోదాల అనంతరం ఆయన మాట్లాడారు. సుమధుర అక్రోపోలిస్‌లో 3దీఎఖ ఫ్లాట్, శ్రీవారి మెడోస్‌లో మరో ఫ్లాట్ ఉన్నట్లు గుర్తించామని అన్నారు. వాసవి అట్లాంటిస్‌లో ఏకంగా మూడు ఫ్లాట్లు కొనుగోలు చేసినట్లు కనుగొన్నామని చెప్పారు. మసీద్ బండలో నాలుగు అంతస్తుల భారీ భవనం, జడ్చర్లలో 7 ప్లాట్లు, కొండాపూర్‌లో రెండు ఫ్లాట్లు ఉన్నాయని వివరించారు. శంషాబాద్, షాబాద్ పరిధిలో 4 ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నట్లు తమకు ఆధారాలు లభ్యమయ్యాయని పేర్కొన్నారు. సోదాల్లో అర కిలో బంగారం, వెండి వస్తువులతో పాటు రూ.10 లక్షల విలువైన ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ సీజ్ చేశామని అన్నారు. అలాగే బచ్చు రవీందర్ పేరిట ఉన్న 4 బ్యాంక్ లాకర్లను గుర్తించి.. వాటిని ఫ్రీజ్ చేసినట్లు స్పష్టం చేశారు. ఆస్తులతో పాటు ఇంట్లో నిబంధనలకు విరుద్ధంగా దాచి ఉంచిన 18 విదేశీ మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామని ఏసీబీ డీఎస్పీ మజీద్ అలీఖాన్ వెల్లడించారు.






# రక్తం ప్యాకెట్లతో రాజకీయం అవసరం లేదు..

### బీఆర్ఎస్‌పై మంత్రి పొన్నం ఫైర్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

బీఆర్ఎస్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ మరోసారి విరుచుకుపడ్డారు. ఈరోజు(మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. రక్తం ప్యాకెట్లతో రాజకీయం చేయాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్‌పై మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందే కాళేశ్వరం కుంగిపోయిందని తెలిపారు. కాళేశ్వరం కూలడానికి కారణం బీఆర్ఎస్ అని ఆరోపించారు. ఊరూరా తిరిగి బీఆర్ఎస్ చేసిన కుట్రలను ప్రజలకు తెలియజేస్తామన్నారు. ఎన్‌డీఎస్ఏ(చీఱూా) తుది నివేదిక ఇచ్చి కాళేశ్వరంలో నీటిని నింపమని చెబితే.. వెంటనే నింపుతామని చెప్పారు. ఇంజినీర్లు ఇచ్చిన సలహాలను పాటిస్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఉపయోగంలోకి రావాలంటే ఏం చేయాలో నిపుణులు చెబితే వెంటనే అమలు చేస్తామని మంత్రి వెల్లడించారు. ఎన్‌డీఎస్ఏ సూచనల మేరకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. కరవును దృష్టిలో పెట్టుకొని ప్రజలను రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాలనే మేడిగడ్డ, కన్నెపల్లి విషయంలో రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. వర్షాలు తక్కువ పడతాయని శాస్త్రవేత్తలు, పర్యావరణ నిపుణులు చెబుతున్నారన్నారు. ఎల్‌నినోను ఎదుర్కోవడానికి ప్రభుత్వం తరఫున సూచనలు చేస్తున్నామని చెప్పారు. కరవును దృష్టిలో పెట్టుకొని రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాన్ని ఎదుర్కోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలుగా అంతర్గతంగా ఎన్ని సమస్యలు ఉన్నా కలిసి ఎదుర్కోవాలని.. బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా సలహాలు, సూచనలు ఇవ్వాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# ఉడాన్ పథకం మరో పదేళ్లు పొడిగిస్తున్నాం: రామ్మోహన్

ఢిల్లీ,

ఉడాన్ పథకాన్ని మరో పదేళ్లు పొడిగిస్తున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. రూ.30 వేల కోట్లతో 100 కొత్త ఎయిర్‌పోర్టులు, 200 హెలిపోర్టులే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. భారత్‌ను ప్రపంచ ఏవియేషన్ హబ్‌గా తీర్చిదిద్దడమే కేంద్ర లక్ష్యమని ఉద్ఘాటించారు. 2028 జూన్ 2వ తేదీ నాటికి వరంగల్ ఎయిర్‌పోర్ట్‌ను పూర్తి చేయడమే తమ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఈరోజు (మంగళవారం) ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుని కలిశారు. ఈ సందర్భంగా మీడియాతో రామ్మోహన్ మాట్లాడారు.

### బెస్ట్ ఎయిర్‌పోర్ట్‌గా మామునూరును తీర్చిదిద్దుతాం..

బెస్ట్ ఎయిర్‌పోర్ట్‌గా మామునూరును తీర్చిదిద్దుతామని రామ్మోహన్ పేర్కొన్నారు. తన హయాంలోనే మామునూరు ఎయిర్‌పోర్ట్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ పనులను వేగవంతం చేయాలని తాము నిర్ణయం తీసుకున్నామని చెప్పుకొచ్చారు. బౌండరీ వాల్, రన్‌వే టెండర్లు సిద్ధం చేశామని వెల్లడించారు. 3 నుంచి 4 వారాల్లో టెర్మినల్ భవనం టెండర్లు పిలుస్తామని వివరించారు. కాకతీయ కళావైభవాన్ని ప్రతిబింబించే విధంగా టెర్మినల్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. దేశంలోనే అత్యుత్తమ ఎయిర్‌పోర్ట్‌గా వరంగల్‌ను తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు.

### ఆదిలాబాద్ ప్రాజెక్ట్‌కు సుమారు 1,500 ఎకరాల భూసేకరణ చేయాలి..

రాష్ట్ర ప్రభుత్వం 253 ఎకరాల భూమిని రికార్డు సమయంలో అప్పగించిందని రామ్మోహన్ తెలిపారు. వరంగల్ ప్రాజెక్టులో ఎలాంటి జాప్యం లేదని స్పష్టం చేశారు. ఆదిలాబాద్‌లో డిఫెన్స్ - సివిలియన్ ఎయిర్‌పోర్ట్‌కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కసరత్తు చేస్తున్నాయని వెల్లడించారు. ఆదిలాబాద్ ప్రాజెక్ట్‌కు సుమారు 1,500 ఎకరాల భూసేకరణ చేయాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వేగంగా భూమి ఇవ్వడంతో ఆ ప్రాజెక్ట్ పనుల్లో వేగం పెరిగిందనిపేర్కొన్నారు. ఎన్డీఏ పాలిత రాష్ట్రాలను ఒకలా ఎన్డీఏలో లేని రాష్ట్రాలను ఒకలా చూడటం లేదని తేల్చిచెప్పారు. దేశ అభివృద్ధి కోణంలోనే పనులు జరుగుతున్నాయని వివరించారు. ఆయా ప్రాజెక్టుల పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాల సహకారం అవసరమని తెలిపారు. భూసేకరణ రాష్ట్రాల పరిధిలోని అంశమని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రికార్డు స్థాయిలో భూసేకరణ చేసిందని.. అందుకే అభినందిస్తున్నామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కృషితో పారాక్వాట్ (గడ్డి మందు) నిషేధం దిశగా కేంద్రం తొలి అడుగు

**పారాక్వాట్ నిషేధంపై కేంద్రం డ్రాఫ్ట్ నోటిఫికేషన్ జారి**

**హర్షం వ్యక్తం చేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

**రైతుల ప్రాణాలు, భూసారం రక్షణకు కీలక నిర్ణయం**

దేశవ్యాప్తంగా పారాక్వాట్ డైక్లోరైడ్ (గడ్డి మందు)ను నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం ముసాయిదా (డ్రాఫ్ట్) నోటిఫికేషన్ జారీ చేయడంపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య






హర్షం వ్యక్తం చేశారు. రైతుల ప్రాణాలను కాపాడడంతో పాటు భూసారం, ప్రజారోగ్య పరిరక్షణకు ఈ నిర్ణయం కీలక మలుపుగా నిలుస్తుందని ఎంపీ పేర్కొన్నారు. పారాక్వాట్ డైక్లోరైడ్ వల్ల వ్యవసాయ భూముల సారవంతత దెబ్బతినడమే కాకుండా, రైతులు మరియు వ్యవసాయ కార్మికుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని డాక్టర్ కడియం కావ్య గత కొంతకాలంగా ప్రస్తావిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో గత పార్లమెంట్ సమావేశాల్లో మార్చి 27, 2026న లోక్‌సభలో ఈ అంశాన్ని లేవనెత్తిన ఎంపీ, దేశవ్యాప్తంగా పారాక్వాట్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. "సాయిల్ హెల్త్ -- పబ్లిక్ హెల్త్" అనే నినాదంతో భూసారం పరిరక్షణ, ప్రజారోగ్య రక్షణ అంశాలపై నిరంతరం గళమెత్తిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తికి స్పందిస్తూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో పారాక్వాట్ వినియోగంపై నిషేధం విధించింది. అయితే రాష్ట్ర ప్రభుత్వాలకు పరిమిత కాలం మాత్రమే నిషేధం విధించే అధికారం ఉండటంతో, దేశవ్యాప్తంగా శాశ్వత నిషేధం అవసరమని ఎంపీ కేంద్ర ప్రభుత్వ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లారు. ఈ కేంద్ర ఆరోగ్య శాఖ, వ్యవసాయ శాఖ మంత్రులను కలిసి వినతిపత్రాలు సమర్పించడంతో పాటు వివిధ రాష్ట్రాల ఎంపీల మద్దతును కూడగట్టి పారాక్వాట్‌పై దేశవ్యాప్తంగా నిషేధం విధించాలని విజ్ఞప్తి చేశారు. రైతుల ఆత్మహత్యలు, ప్రమాదవశాత్తు విషప్రయోగాల మరణాల్లో కూడా ఈ రసాయనం కీలక పాత్ర పోషిస్తోందని, దీనిపై తక్షణ చర్యలు అవసరమని ఎంపీ కోరారు.

ఈ నేపథ్యంలో కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ పారాక్వాట్ డైక్లోరైడ్‌పై దేశవ్యాప్తంగా నిషేధం విధిస్తూ డ్రాఫ్ట్ నోటిఫికేషన్ జారీ చేయడం సంతోషకరమని ఎంపీ తెలిపారు. ఈ నిర్ణయం ప్రకారం పారాక్వాట్ డైక్లోరైడ్ దిగుమతి, తయారీ, విక్రయం, రవాణా, పంపిణీ, వినియోగంపై నిషేధం అమలు కానుంది. అయితే ఇది ప్రస్తుతం ముసాయిదా నోటిఫికేషన్ మాత్రమే కావడంతో, జూలై 13, 2026 నుంచి 30 రోజులపాటు అభ్యంతరాలు, సూచనలు స్వీకరించిన అనంతరం తుది నోటిఫికేషన్ జారీ కానుంది. పారాక్వాట్‌పై శాశ్వత నిషేధం త్వరలో అమల్లోకి రావాలని డాక్టర్ కడియం కావ్య ఆకాంక్షించారు. ప్రపంచంలోని 70కి పైగా దేశాలు ఇప్పటికే పారాక్వాట్‌ను నిషేధించిన నేపథ్యంలో, భారత ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రైతుల ఆరోగ్య రక్షణ, పర్యావరణ పరిరక్షణ, సుస్థిర వ్యవసాయాభివృద్ధికి దోహదపడుతుందని ఎంపీ అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయానికి వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కృతజ్ఞతలు తెలిపారు.

# ఒకే రోజులో 90 లక్షలకు పైగా చిన్నారులకు రక్షణ

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం తొలి రోజున తెలంగాణ రాష్ట్రం 93.29% కవరేజ్ సాధించింది. లక్ష్యంగా పెట్టుకున్న 96,81,855 మంది చిన్నారుల్లో 90,31,754 మందికి ఆల్బెండజోల్ మాత్రలను విజయవంతంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, మహిళా ఢ శిశు సంక్షేమ శాఖలు, జిల్లా యంత్రాంగం, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, క్షేత్రస్థాయి ఆరోగ్య సిబ్బంది అందరికీ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ రోజు ఆల్బెండజోల్ మాత్ర తీసుకోలేకపోయిన చిన్నారుల తల్లిదండ్రులు జూలై 20న నిర్వహించే మాప్-అప్ రౌండ్‌లో తప్పకుండా తమ పిల్లలకు ఆల్బెండజోల్ మాత్ర వేయించి, పేగు నులిపురుగుల నుంచి ప్రతి అర్హ చిన్నారికి సంపూర్ణ రక్షణ కల్పించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.




| Sl. No. | District | Target | Achievement NDD on 13.07.2026 | Achievement % |
|---|---|---|---|---|
| 1 | Adilabad | 205348 | 191217 | 93.12% |
| 2 | Bhadradri Kothagudem | 336213 | 319586 | 95.05% |
| 3 | Hanumakonda | 235000 | 224207 | 95.41% |
| 4 | Hyderabad | 1161203 | 1115196 | 96.04% |
| 5 | Jagtial | 250639 | 232234 | 92.66% |
| 6 | Jangaon | 114055 | 103635 | 90.86% |
| 7 | Jayashankar Bhupalapally | 70536 | 67015 | 95.01% |
| 8 | Jogulamba Gadwal | 171170 | 163723 | 95.65% |
| 9 | Kamareddy | 258372 | 237779 | 92.03% |
| 10 | Karimnagar | 354417 | 330316 | 93.20% |
| 11 | Khammam | 310105 | 282196 | 91.00% |
| 12 | Kumuram Bheem Asifabad | 167174 | 157224 | 94.05% |
| 13 | Mahabubabad | 175275 | 166577 | 95.04% |
| 14 | Mahabubnagar | 257719 | 234589 | 91.03% |
| 15 | Mancherial | 193510 | 185814 | 96.02% |
| 16 | Medak | 236348 | 210278 | 88.97% |
| 17 | Medchal Malkajgiri | 842608 | 781154 | 92.71% |
| 18 | Mulugu | 72940 | 70127 | 96.14% |
| 19 | Nagarkurnool | 202441 | 187087 | 92.42% |
| 20 | Nalgonda | 415748 | 386835 | 93.05% |
| 21 | Narayanpet | 158945 | 152355 | 95.85% |
| 22 | Nirmal | 191998 | 185278 | 96.50% |
| 23 | Nizamabad | 442074 | 425980 | 96.36% |
| 24 | Peddapalli | 218530 | 177841 | 81.38% |
| 25 | Rajanna Sircilla | 142611 | 136465 | 95.69% |
| 26 | Rangareddy | 882696 | 813838 | 92.20% |
| 27 | Sangareddy | 425420 | 395634 | 93.00% |
| 28 | Siddipet | 236585 | 212536 | 89.83% |
| 29 | Suryapet | 203215 | 193054 | 95.00% |
| 30 | Vikarabad | 236634 | 133737 | 94.13% |
| 30 | Vikarabaad | 142634 | 122737 | 94.13% |
| 31 | Wanaparthy | 142389 | 128151 | 90.00% |
| 32 | Warangal | 196256 | 183038 | 93.26% |
| 33 | Yadadri Bhuvanagiri | 173681 | 158058 | 91.00% |
| Total | | 9681855 | 9031754 | 93.29% |

# పలువురు మంత్రులను కలిసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు


వేములవాడ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారిని, మైనార్టీ సంక్షేమ ఢ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖ మంత్రి అజారుద్దీన్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. నియోజకవర్గంలో ఆరోగ్య సేవల బలోపేతం,







ప్రజలకు మరింత మెరుగైన వైద్య సౌకర్యాల కల్పన, అభివృద్ధి పనుల వేగవంతం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల సమర్థ అమలు వంటి అంశాలను మంత్రుల దృష్టికి విప్ గారు తీసుకెళ్లారు..


GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Telangana Legislative Council – Status of the Minister of State Rank to the Government Whips of Telangana Legislative Council – Accorded – Orders – Issued.

GENERAL ADMINISTRATION (POLL.C) DEPARTMENT

G.O.Rt.No.570 Dated:30.04.2026
Read:

G.O.Ms.No.43, General Administration (SR) Department, Dt:18.03.2026

<<>>

ORDER:-

In the Government order, read above, Sri Addanki Dayakar, Member of Legislative Council and Dr. Venkat Narsing Rao Balmoor, Member of Legislative Council have been appointed as Government Whips of Telangana Legislative Council, ...

The Director General of Police, Telangana, Hyderabad.
The Pri. Secy. to Chief Minister.
All the District Collectors in the Telangana State
All the Commissioners/Superintendent of Police, Telangana State.
The Commissioner, Information & Public Relations.
The Director, Department of Protocol, Hyderabad.
The General Administration (Spl.E) Department.
The PS to Chief Minister.
The PS to Chief Secretary.
The PS to Pri. Secretary (Poll.)
G.A. (SR)Dept.,
SF/SC.

// FORWARDED : : BY ORDER//

SECTION OFFICER



తెలంగాణ శాసనమండలి ప్రభుత్వ విప్‌లుగా బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీ అద్దంకి దయాకర్ అన్న గారికి "రాష్ట్ర కేబినెట్ హోదా" కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం చాలా సంతోషకరం.

ఈ హోదా వారి పదవీకాలం పాటు అమల్లో ఉండనుంది.

ప్రజా సేవలో మీరు మరింత క్రియాశీలంగా వ్యవహరిస్తూ, ప్రజల సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.????

మీ

గోళ్ళ రమేష్ సీనియర్ జరలిస్ట్

తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు

# పెద్దపల్లి జిల్లాలో ఏసీబీ కి చిక్కిన మరో అవినీతి చేప!


**న్యూస్ ప్రతినిధి పెద్దపల్లి జిల్లా:జులై 14**

పెద్దపల్లి జిల్లాలో అవినీతి నిరోధక శాఖ అధికారులు సంచలన దాడి చేశారు. పెద్దపల్లి మున్సిపల్ అసిస్టెంట్ ఇంజినీర్ సతీష్ లంచం తీసుకుం టుండగా ఏసీబీ అధికారులు మంగళ వారం మెరుపు దాడు లుచేసిరెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. మున్సిపల్ పరిధిలో జరిగిన పనుల బిల్లును విడుదల చేయడానికి కాంట్రాక్టర్ బత్తుల శ్రీను నుండి 2 లక్షల రూపాయల లంచం డిమాండ్ చేసి డబ్బులు తీసుకుంటు న్న సమయంలోనే ఏసీబీ అధికారులు ఆయనను పట్టు కున్నట్లు అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ మహేం దర్ రెడ్డి,తో పాటు ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు. ముందు గా మున్సిపల్ ఏఈ సతీష్ ను ఆయన ఇంటి వద్ద పట్టుకున్న అధికారులు, అనంత రం విచారణ కోసం మున్సిపల్ కార్యాల యానికి తీసుకెళ్లారు. అక్కడ రికార్డులను కూడా పరిశీలిస్తున్నా రు. ఈ ఘటనతో పెద్దపల్లి మున్సిపల్ కార్యాల యంలో కలకలం రేగింది. అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ ఘటన మరోసారి రుజువు చేసింది.




# అద్దంకి దయాకర్, డా. వెంకట్ నర్సింగ్ రావు బాల్మూర్‌కు "రాష్ట్ర మంత్రి హోదా"

తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం తెలంగాణ శాసన మండలి ప్రభుత్వ




విప్‌లుగా ఉన్న ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, డా. వెంకట్ నర్సింగ్ రావు బాల్మూర్‌లకు రాష్ట్ర మంత్రి హోదా కల్పించింది. ఈ హోదా వారి పదవీకాలం పాటు అమల్లో ఉండనుంది.








# ఎలుగూరి జానకమ్మ మృతి బాధాకరం: హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

నల్లగొండ జిల్లా:
హాలియా మున్సిపాలిటీ...
08వ వార్డ్ నందు....
హాలియా పట్టణానికి చెందిన ఎడమ కాలువ వైస్ చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి గారి అత్తమ్మ గారు జానకమ్మ గారు అనారోగ్యంతో మరణించడం జరిగింది.

ఈరోజు వారి నివాసంలో వారి పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాల, వేసి నివాళులు అర్పించిన.... హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి గారు.

వీరితోపాటు, కౌన్సిలర్లు చెరువుపల్లి ముత్యాలు, చిట్టి పోలు కరుణాసాగర్, మజాహార్ మోయునుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోర్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# 'రైతే రాజు' ఒక కల..!



రైతే రాజు.. మాది రైతు ప్రభుత్వం.. రైతుల కోసం ఎంతైనా ఖర్చు చేస్తాం.. ఏ రైతునూ నష్టపోనివ్వం.. ఎన్నికల సమయంలో ప్రతి రాజకీయ పార్టీ, ప్రతి ప్రభుత్వం రైతుల మీద ప్రేమ చూపిస్తూ చెప్పే మాటలు ఇవే. కానీ ఈ మాటలు ఎంతవరకు వాస్తవరూపం దాలుస్తున్నాయో తెలుసుకోవాలంటే రైతులను అడిగితే అవగతమవుతుంది. రైతులపై ప్రభుత్వాలు, రాజకీయ పార్టీల హామీలు, మాటలు ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు, దేశవ్యాప్తంగా మెజారిటీ రైతుల స్పందన ఒక్కటే.. నినాదాలు గొప్పగా ఉన్నాయి, కానీ రైతు జీవితంలో మార్పు మాత్రం కనిపించడం లేదనే అసంతృప్తి ప్రతి చోటా కనిపిస్తుంది. వ్యవసాయం కేవలం ఒక వృత్తి కాదు. అది దేశ ఆహార భద్రతకు వెన్నెముక. అయినప్పటికీ, పంటను దుక్కి దున్నడంనుంచి పంటను మార్కెట్‌లో అమ్ముకొని, బ్యాంకులో పడిన నగదును తీసుకునేంతవరకూ అడుగడుగునా రైతు ఎదుర్కొనే కష్టాలకు అంతేలేదు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, కూలీల ఖర్చు, విద్యుత్ సమస్యలు, వర్షాల అనిశ్చితి, ప్రకృతి వైపరీత్యాలు.. ఇవన్నీ దాటుకొని పంట చేతికి వచ్చిన తర్వాత కూడా రైతు గిట్టుబాటు ధరకోసం పోరాడాల్సిన పరిస్థితి నెలకొనడం దురదృష్టకరం. అనేక గ్రామాల్లో రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడినప్పుడు వారు చెప్పిన మాటలు ఆవేదన కలిగించేవిగా ఉన్నాయి. నెలలో పదిహేను రోజులు కూలీ పనికి వెళితే పది వేల రూపాయలు సంపాదించుకోవచ్చు. కానీ ఏడాది పొడవునా పది ఎకరాలు సాగు చేసినా లక్ష రూపాయలు కూడా మిగలడం లేదు. ఇంటిల్లిపాది శ్రమించినా చివరికి లెక్కలు చూసుకుంటే వ్యవసాయం ఎందుకు చేస్తున్నామో అర్థం కావడం లేదు అని వాపోతున్న రైతుల ఆవేదనకు అంతేలేదు. ప్రభుత్వాలు ప్రతి పంటకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) ప్రకటిస్తున్నప్పటికీ, అది కాగితాలకే పరిమితం అవుతోందని రైతులు చెబుతున్నారు. మార్కెట్‌లో వ్యాపారులు తరుగు పేరుతో ప్రతి క్వింటాల్‌కు ఐదు నుంచి ఎనిమిది కిలోల వరకు అదనంగా తీసుకోవడం, నాణ్యత పేరుతో కోత పెట్టడం క్షేత్రస్థాయిలో సాధారణంగా మారిపోయింది. రైతుచేతికి న్యాయంగా రావాల్సిన ఆదాయం ఇక్కడే తగ్గిపోతోంది. మరో ప్రధాన సమస్య ధరలపై వ్యాపారస్థులు తమ ఇష్టానుసారం ధరలు నిర్ణయించడంతో పంటకోత పూర్తయ్యే సమయానికి మార్కెట్‌లో ధరలు ఒక్కసారిగా పడిపోతాయి. ఈ సమయంలో రైతుకు గుదిబండగా మారిన అప్పులు తీర్చాల్సిన ఒత్తిడి పెరగడం, కూలీలకు డబ్బులు చెల్లించాల్సిన అవసరం, పంట నిల్వ సౌకర్యాలు లేకపోవడం వల్ల తప్పని పరిస్థితుల్లో వ్యాపారులు చెప్పిన అప్పటి ధరకే అమ్మక తప్పదు. ఇక్కడ మరో మతలబు కూడా ఉంది. రైతు దగ్గరనుంచి పంట వెళ్లిన కొద్ది రోజుల్లోనే అదే పంట ధరలు గణనీయంగా పెరుగుతాయి. ఇది యాదృచ్ఛికం కాదని, వ్యవస్థ లోపమని రైతులు భావిస్తున్నారు. రైతుల వద్ద పంట కొంటున్న వ్యాపారులు, రైతుల పేరుతో తిరిగి ప్రభుత్వానికి అమ్ముకుంటున్నారు. ఈ విషయంలో మార్కెటింగ్ అధికారులు వ్యాపారులతో కుమ్మక్కయి రైతులను నిండా ముంచేస్తున్నారు. రైతులు అమ్ముకోవడానికి ప్రయత్నిస్తే అనేక కొర్రీలు వేస్తున్న అధికారులు వ్యాపారుల వద్ద మాత్రం ఎలాంటి అభ్యంతరాలు చెప్పకుండానే కొంటున్నారు. నెల రోజుల్లోనే అనేక పంటలకు 7 నుంచి 30 శాతం ధరలు పెరుగుతున్నాయి. అంటే రైతుకు రావాల్సిన లాభం మధ్యవర్తులు, వ్యాపారులు, నిల్వ సౌకర్యాలున్న వారి చేతుల్లోకి వెళ్తోంది. తరతరాలుగా జరుగుతున్న ఈ దోపిడీని అరికట్టేందుకు ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా శాశ్వత పరిష్కారం చూపలేదు. ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో మొక్కజొన్న రైతుల పరిస్థితి దీనికి మంచి ఉదాహరణ. మే నెలలో మొక్కజొన్న పంట కోత సమయంలో క్వింటాల్‌కు రూ. 1600- 1700 మాత్రమే ధర లభించింది. నిల్వ సౌకర్యం లేక రైతులు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కానీ కేవలం 15- 20 రోజుల్లో వ్యవధిలోనే దాని ధర రూ. 2000కు, మరో పది రోజుల తర్వాత రూ. 2400 వరకు పెరిగింది. అంటే ప్రతి క్వింటాల్‌కు రూ. 300 నుంచి రూ. 700 వరకు రైతు నష్టపోవాల్సి వచ్చింది. ఎకరానికి దాదాపు రూ. 10 వేల నుంచి రూ. 20 వేల వరకు రైతులకు రావాల్సిన ఆదాయం ఇతరుల చేతుల్లోకి వెళ్లింది. ఇదే పరిస్థితి ధాన్యం, పొగాకు, టమాటా, అరటి, మిర్చి, పత్తి వంటి పంటల విషయంలో తరచూ కనిపిస్తోంది. పొగాకు రైతులు ప్రతి సంవత్సరం ధరల కోసం ఆందోళనలు చేస్తున్నారు. రైతులు ఎక్కువ భాగం తక్కువ ధరకు పంట అమ్మేసిన తర్వాత అధిక ధరకు కొనుగోలు చేయడం ద్వారా మరో ఏడాది కూడా అదే ధర ఉంటుందనే ఆశలతో రైతులు అదే పంట సాగు చేసేందుకు మొగ్గు చూపుతున్నారు. అయితే దళారుల వైఖరీతో పంట అమ్మే సమయానికి నష్టపోతున్నారు. ఇటీవల చిత్తూరులో తోతాపురి మామిడి విషయంలో రైతులను కంపెనీలు ఎలా మోసం చేసింది చూశాం. గత సీజన్లోనూ ఇదే పరిస్థితి తలెత్తినా ప్రభుత్వాలు సరైన చర్యలు తీసుకోకపోవడంతో ఈసారి కూడా దళారులు అలాగే మోసం చేస్తున్నారు. ప్రభుత్వాలు చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం అని ప్రకటించడం తరచూ చూస్తుంటాం. కానీ వాస్తవానికి ప్రభుత్వ కొనుగోళ్లు చాలా ప్రాంతాల్లో మొత్తం ఉత్పత్తిలో కొద్ది శాతానికే పరిమితమవుతున్నాయి. ఈలోపు అకాల వర్షాలు వస్తుండటంతో రైతులపై అప్పుల ఒత్తిడి పెరుగుతుంది. కౌలు రైతులు, చిన్న రైతులు తక్కువ ధరకే పంట అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. విత్తనాలు వేసే సమయంలో అధికారులు మంచి కంపెనీ నుండి కాకుండా ఎక్కువ లంచాలు ఇచ్చే కంపెనీల నుండి విత్తనాలు సేకరిస్తున్నారు. అదే విధంగా విత్తనాల వ్యాపారస్థులు కూడా ఎక్కువ మార్జిన్ ఉంటున్న నాసిరకం విత్తనాలను రైతులకు అంటకడుతున్నారు.

# అధిక సుంకాలతో భారత వృద్ధి తగ్గొచ్చు

## చైనా జిడిపి పెరగొచ్చు

## ప్రపంచ బ్యాంక్ అంచనా

**వాషింగ్టన్ :**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన అధిక సుంకాలు భారత వృద్ధిని దెబ్బతీయొచ్చని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. అధిక టారిఫ్‌లతో భారత ఎగుమతులు తగ్గొచ్చని.. దీంతో వచ్చే ఏడాది దక్షిణాసియా వృద్ధి రేటు మందగించవచ్చని తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26లో భారత జిడిపి 6.5 శాతంగా ఉండొచ్చని.. వచ్చే ఏడాది 2026-27లో 6.3 శాతానికి తగ్గొచ్చని విశ్లేషించింది. భారత్ నుంచి చేసుకునే దిగుమతులపై ట్రంప్ 50 శాతం సుంకాలు విధించడంతో 50 బిలియన్ డాలర్ల విలువ చేసే ఉత్పత్తులపై ప్రభావం పడనుందని గుర్తు చేసింది. 2025-26లో దక్షిణాసియా వృద్ధి 6.6 శాతంగా ఉండొచ్చని.. తదుపరి 2026-27లో 5.8 శాతానికి తగ్గొచ్చని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. బలహీన ఎగుమతులతో భారత్, మాల్దీవులు, నేపాల్ విదేశీ మారకం ఒత్తిడికి గురి కావొచ్చని తెలిపింది. ఇదే సమయంలో చైనా జిడిపి మాత్రం పెరగొచ్చని ప్రపంచ బ్యాంక్ పేర్కొంది. ప్రస్తుత 2025-26లో చైనా జిడిపి 4 శాతంగా ఉండొచ్చని ఏప్రిల్‌లో వేసిన అంచనాలను ఏకంగా 4.8 శాతానికి పెంచింది. అమెరికా టారిఫ్‌ల పెంపు ఉన్నప్పటికీ చైనాలో దేశీయ డిమాండ్ పెరగడమే ప్రధాన కారణమని పేర్కొంది. సుంకాల ప్రభావాన్ని తగ్గించేందుకు భారత ప్రభుత్వం వినియోగ వస్తువులు, ఆటోమొబైల్స్‌పై పన్ను తగ్గింపులను ప్రకటించినప్పటికీ, అలాగే మౌలిక సదుపాయాల వ్యయాన్ని పెంచుతోన్నట్లు ప్రకటించినప్పటికీ



ప్రపంచ బ్యాంక్ భారత జిడిపి అంచనాలకు కోత పెట్టడం విశేషం. కరోనా తర్వాత రికవరీ ఊపు తగ్గడం, కొత్త వాణిజ్య అడ్డంకులతో దక్షిణాసియా వృద్ధి మందగిస్తుందని ప్రపంచ బ్యాంక్ పేర్కొంది.

# వేసవిలో భారత ఎగుమతులకు దెబ్బే

## అమెరికాతో డీల్ కుదరకపోతే కష్టమే

## 50 శాతం సుంకాలు చాలా భారమే

## నీతి అయోగ్ సిఇఒ సుబ్రమణ్యం వెల్లడి

**న్యూఢిల్లీ :**

భారత్, అమెరికా మధ్య త్వరలో వాణిజ్య ఒప్పందం కుదరకపోతే వచ్చే వేసవి కాలంలో దేశీయ ఎగుమతులు భారీగా ప్రభావితం కావొచ్చని నీతి ఆయోగ్ సిఇఒ సుబ్రమణ్యం అన్నారు. వచ్చే నవంబర్ నాటికి ఒప్పందం కుదిరితే అంతరాయాలు తప్పవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. "రెండు దేశాలూ వాణిజ్య ఒప్పందం కోసం కట్టుబడి ఉన్నాయి. గత నెలలో చర్చలు జరిగాయి. రెండు వైపులా ఆశలు ఇంకా సజీవంగానే ఉన్నాయి." అని సుబ్రమణ్యం అన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఆయన 'ట్రేడ్ వాచ్ క్వార్టర్లీ' రిపోర్ట్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ.. క్రిస్మస్ వరకు ఎగుమతులపై ప్రభావం ఉండకపోవచ్చని అశాభావం వ్యక్తం చేశారు. కానీ వాణిజ్య ఒప్పందం జరగకపోతే వేసవి కాలంలో సమస్యలు తలెత్తవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు.

మనం క్లిష్ట సమస్యలో ఉన్నామన్నారు. 50 శాతం సుంకాలు చాలా భారమన్నారు. నవంబర్ నాటికి ఒప్పందం జరిగితే అంతరాయాలు ఉండకపోవచ్చన్నారు. భారత్, అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద చర్చలు జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం అమెరికా విధించిన 50 శాతం సుంకాలను తొలగించడంపై దృష్టి సారించాయన్నారు. భారత్ తన వాణిజ్య లోటును నిర్వహించుకునే స్థాయిలో ఉన్నప్పటికీ.. అసమతుల్యంగా ఉందని అన్నారు. భారత్ తన సుంకాలు, సుంకేతర అడ్డంకులను తగ్గించాలని పేర్కొన్నారు. విదేశాల కోసం మార్కెట్‌లను తెరవడం ద్వారా తయారీ రంగంలో పోటీతత్వాన్ని పెంచాలన్నారు. భారత్ ఏ రంగాన్ని రక్షించకూడదని తన భావన అని అన్నారు. చైనాతో సహా ఆసియా దేశాలకు విక్రయించడానికి భారత్ పోటీతత్వంతో ఉండాలన్నారు. చైనా నుంచి పెట్టుబడులపై నిషేధాన్ని ఎత్తివేయడం గురించి అడిగిన ప్రశ్నకు సుబ్రమణ్యం సమాధానం ఇస్తూ.. చైనా భారత్‌కు దిగుమతుల విషయంలో ప్రధాన సరఫరాదారుగా ఉందని ఆయన చెప్పారు. 15 ట్రిలియన్ డాలర్ల చైనా ఆర్థిక వ్యవస్థను విస్మరించలేమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వాలు కొత్త తయారీ విధానం క్లస్టర్‌లు, ప్రపంచ స్థాయి ఇకోసిస్టమ్‌పై దృష్టి పెట్టాలన్నారు. తయారీని వైవిధ్యపర్చాల్సిన అవసరం ఉందన్నారు.




RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోర్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

# రైలు టికెట్ ప్రయాణ తేదీని మార్చుకోవచ్చు

**ఇంటర్నెట్:**

రైలు టికెట్ తేదీ మార్పుపై భారత రైల్వే నిర్ణయం తీసుకుంది. ప్రయాణికుడు తన ప్రయాణ తేదీని మార్చడానికి అవకాశం లేదు. అలా చేయాలంటే టికెట్ ను రద్దు చేసుకొని, కొత్త టికెట్ తీసుకోవాల్సిందే. ప్రస్తుత నిబంధన ప్రకారం, రైలు బయలుదేరడానికి 48 నుంచి 12 గంటల ముందు బుకింగ్ టికెట్‌ను రద్దు చేసుకుంటే ఛార్జీల నుంచి 25 తగ్గించి, మిగిలిన డబ్బు రీఫండ్ చేస్తారు. 12 గంటల నుంచి 4 గంటల ముందు ఛార్జ్ మరింత పెరుగుతుంది. రిజర్వేషన్ చార్ట్ వచ్చిన తర్వాత ఎలాంటి డబ్బు తిరిగి చెల్లించబడదు. ఇది ప్రయాణికులకు ఇబ్బందులకు గురిచేస్తుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని భారత రైల్వే రైల్ టికెట్ తేదీ మార్పు చేసుకునే అవకాశం కల్పించనుంది. కొత్త విధానం జనవరి నుంచి అమలులోకి రాబోతున్నది. జనవరి నుంచి, ప్రయాణికులు తమకు కన్ఫామ్ అయిన రైలు టికెట్ ప్రయాణ తేదీని ఎలాంటి రుసుము లేకుండా ఆన్‌లైన్‌లో మార్చుకోవచ్చని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. అయితే, మార్చుకోవాల్సిన తేదీలో సీట్లు ఖాళీగా ఉంటేనే మార్పు సాధ్యపడుతుంది. కొత్త టికెట్ ధర ఎక్కువైతే, ఆ వ్యత్యాసాన్ని ప్రయాణికుడు భరించాల్సిందే.

# బంగారం ..రూ.1.30 లక్షలు ఒకే రోజు రూ.9,700 పెరుగుదల

న్యూఢిల్లీ : బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. ఒక్క పూటలోనే రూ.9,700 పెరిగి.. మధ్యతరగతి ప్రజలు కూడా కొనలేని స్థాయికి ఎగిసింది. సోమవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల బంగారంపై రూ.9,700 ప్రియమై సరికొత్త రికార్డ్ స్థాయి రూ.1,30,300కు చేరింది. అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి మారకం విలువ పడిపోవడానికి తోడు భౌగోళిక ఆందోళనలు, అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ నేపథ్యంలో బంగారం సురక్షిత పెట్టుబడిగా పరిగణించడంతో ఈ లోహం ధర పెరుగుతోందని బులియన్ నిపుణులు పేర్కొంటున్నారు. ఆలిండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం.. శుక్రవారం 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారం ధర రూ.1,20,600 వద్ద ముగిసింది. సోమవారం స్థానిక బులియన్ మార్కెట్లో 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ.2,700 పెరిగి రూ.1,22,700 (అన్ని పన్నులతో సహా) రికార్డు స్థాయిని తాకింది. గత మార్కెట్ సెషన్‌లో ఇది రూ. 1,20,000 వద్ద ముగిసింది. అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పతనం కావడం బంగారం ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని మార్కెట్ వర్గాలు తెలిపాయి.

# పీఆర్సీతో పాటు డీఏలు, బకాయిలు వెంటనే చెల్లించాలి

## తపస్ జిల్లా ధర్నాలో ప్రభుత్వానికి హెచ్చరిక

## ఆగస్టు 1న రాష్ట్ర మహాధర్నాకు పిలుపు

**నల్లగొండ,జూలై 14 (అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) డిమాండ్ చేసింది. జిల్లా కేంద్రంలో నిర్వహించిన ధర్నాలో సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తిని భాస్కర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రేణికుంట్ల రాజశేఖర్ మాట్లాడారు. వేతన సవరణ సంఘం (పీఆర్సీ) నివేదికను వెంటనే ప్రకటించి 51 శాతం ఫిట్‌మెంట్ అమలు చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న ఆరు కరవు భత్యాలు (డీఏలు), బకాయి బిల్లులను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు,




ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున ఇకపై బిల్లులు పెండింగ్‌లో లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. పెన్షనర్లకు రావాల్సిన అన్ని ప్రయోజనాలను ఆలస్యం చేయకుండా అందించాలని, కేజీబీవీ, సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ) మహిళా ఉపాధ్యాయులు, సిబ్బందికి సమ్మె కాలపు వేతనాలు చెల్లించి బహుళ విధుల విధానం (ఎంఏటీఎస్) అమలు చేయాలని కోరారు. మోడల్ పాఠశాలల '010' పద్దుపై వెంటనే నిర్ణయం తీసుకోవాలని, 190 ప్రభుత్వ ఉత్తర్వులను విద్యాశాఖలో పూర్తిగా అమలు చేసి అప్పీలు చేసిన వారందరికీ ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి హామీ మేరకు 2003 డీఎస్సీ అభ్యర్థులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, దీనిపై సుప్రీంకోర్టులో దాఖలు చేసిన ప్రత్యేక అనుమతి పిటిషన్‌ను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని కోరారు. ఎన్నికల హామీ ప్రకారం సహభాగిత పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గురుకుల, ఆశ్రమ, ఎయిడెడ్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని, ఉద్యోగంలో ఉన్న ఉపాధ్యాయులకు 40 శాతం మార్కులను అర్హతగా నిర్ణయించాలని, 2008 డీఎస్సీ కాంట్రాక్టు ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించాలని కోరారు. ఆరోగ్య కార్డుల అమలుపై స్పష్టత ఇవ్వకుండానే వేతనాల నుంచి చందాలు కోత విధించడం సరికాదన్నారు. ఉమ్మడి సిబ్బంది మండలిలోని అన్ని సంఘాలకు ట్రస్ట్‌లో ప్రాతినిధ్యం కల్పించిన తర్వాతే మార్గదర్శకాల ప్రకారం చందాల కోత అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతుల కల్పన కోసం జూలై తొలి వారంలోనే నిధులు విడుదల చేయాలని, ఉపాధ్యాయుల వార్షిక పదోన్నతులు, బదిలీల కాలపట్టికను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు అందజేసినా స్పందన లేదని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం స్పందించకపోతే ఆగస్టు 1న రాష్ట్రవ్యాప్తంగా మహాధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ధర్నాలో తపస్ రాష్ట్ర నాయకులు ఇరుగు శ్రీరామ్, విజయ్ కుమార్, భాస్కర్ రెడ్డి, జిల్లా, మండలాల నాయకులు, పెన్షనర్ల సంఘం నాయకులు బిక్షపతి, గణేష్, రామకృష్ణ రెడ్డి, 2003 డీఎస్సీ పాత పెన్షన్ పోరాట సమితి నాయకులు నూనెముంతల లక్ష్మీనారాయణ, దండేపల్లి లక్ష్మీనారాయణ, బీసీటీయూ నాయకులు కొన్నె శంకర్ గౌడ్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్లుగా ప్లేట్లు లేవు.. ఈ ఏడాది నోటుపుస్తకాలూ కరువు!

## సంక్షేమ హాస్టళ్లలో కనీస వసతులు కల్పించాలి: కేవీపీఎస్

**నల్లగొండ, జులై 14 ( అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

ఉన్నత విద్యపై ఆశలతో సంక్షేమ హాస్టళ్లలో చేరిన ఎస్సీ విద్యార్థులు ప్రభుత్వ నిర్లక్ష్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున విమర్శించారు. నకిరేకల్ పట్టణంలోని ఎస్సీ సంక్షేమ హాస్టళ్లలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సర్వే సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యకు ప్రభుత్వం తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడంతో సంక్షేమ హాస్టళ్ల పరిస్థితి రోజురోజుకూ అధ్వాన్నంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమై చాలాకాలం గడిచినా ఇప్పటికీ విద్యార్థులకు నోటుపుస్తకాలు అందించకపోవడం దురదృష్టకరమని, అలాంటి పరిస్థితుల్లో వారు చదువులు ఎలా కొనసాగించాలని ప్రశ్నించారు. గత పదేళ్లుగా హాస్టల్ విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు కూడా పంపిణీ చేయకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. భోజనానికి అవసరమైన కనీస సామగ్రి కూడా సమకూర్చలేని ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుపై శ్రద్ధ చూపుతున్నట్లు ఎలా చెప్పగలదని నిలదీశారు. ఫీజు తిరిగి చెల్లింపు పథకం కింద పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నోటుపుస్తకాలు పంపిణీ చేయడానికి అవసరమైన నిధులు కూడా సమకూర్చలేని పరిస్థితి ఆందోళనకరమని, అదే సమయంలో ఇతర ఆడంబరాలపై కోట్ల రూపాయలు ఖర్చు చేయడం విద్యార్థుల పట్ల వివక్షేనని విమర్శించారు. జిల్లాలోని అనేక సంక్షేమ హాస్టళ్లలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, నీటి శుద్ధి కేంద్రాలు పనిచేయకపోయినా మరమ్మతులు చేపట్టడం లేదన్నారు. విద్యుత్ అంతరాయ సమయంలో ఉపయోగపడాల్సిన విద్యుత్ నిల్వ పరికరాలు నిర్వహణ లేక పనిచేయడం లేదని తెలిపారు. అనేక హాస్టళ్లలో పడకలు, పరుపులు, ఫ్యాన్లు, మరుగుదొడ్లు, స్నానాల గదులు, పరిశుభ్రత వంటి కనీస వసతులు కూడా లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టళ్లలో సమగ్ర సర్వే నిర్వహించి నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం కొనసాగిస్తే విద్యార్థులు, ప్రజాసంఘాలతో కలిసి జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు, ధర్నాలు, కలెక్టరేట్ ముట్టడులు చేపడతామని హెచ్చరించారు. వెంటనే నోటుపుస్తకాలు, రాతసామగ్రి పంపిణీ చేయడం, పదేళ్లుగా ఇవ్వని ప్లేట్లు, గ్లాసులు అందించడం, పడకలు, పరుపులు,



దుప్పట్లు, దిండ్లు సరఫరా చేయడం, సురక్షిత తాగునీటి సౌకర్యం కల్పించడం, నీటి శుద్ధి కేంద్రాలు, విద్యుత్ నిల్వ పరికరాలను మరమ్మతు చేయడం, మరుగుదొడ్లు, స్నానాల గదులు, వంటశాలలు, భవనాల మరమ్మతులు చేపట్టడం, ఫీజు తిరిగి చెల్లింపు బకాయిలను విడుదల చేయడం, హాస్టళ్ల నిర్వహణకు ప్రత్యేక నిధులు కేటాయించడం, నాణ్యమైన పోషకాహారం అందించడం, ప్రతి నెల జిల్లా స్థాయి అధికారులు హాస్టళ్లను తనిఖీ చేసే వ్యవస్థను ఏర్పాటు చేయాలని కేవీపీఎస్ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఒంటెపాక కృష్ణ, విద్యార్థులు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

# సేవా రంగంలో జిల్లా--320ఈను అగ్రస్థానంలో నిలుపుతాం

## నూతన జిల్లా గవర్నర్ కేవీ ప్రసాద్ దంపతులకు నల్లగొండలో ఘన స్వాగతం

**నల్లగొండ, జులై 14 ( అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా--320ఈ నూతన జిల్లా గవర్నర్‌గా హాంకాంగ్‌లో జరిగిన 108వ అంతర్జాతీయ మహాసభలో బాధ్యతలు స్వీకరించి స్వదేశానికి చేరుకున్న పీఎంజేఎఫ్ లయన్ కేవీ ప్రసాద్, ఎంజేఎఫ్ లయన్ గీతావాణి కక్కిరేని దంపతులకు నల్లగొండలో ఘన స్వాగతం లభించింది. చర్లపల్లి బైపాస్ వద్ద క్లబ్ ప్రతినిధులు, సభ్యులు ఆహ్వానం పలికి, అక్కడి నుంచి భారీ





ర్యాలీగా లయన్స్ భవన్‌కు తీసుకువెళ్లారు. లయన్స్ భవన్‌లో నిర్వహించిన సన్మాన సభలో జిల్లా గవర్నర్ కేవీ ప్రసాద్ మాట్లాడుతూ, సభ్యులు అందించిన ఆత్మీయ స్వాగతం మరువలేనిదని అన్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ ఆశయాలకు అనుగుణంగా సమాజంలోని వెనుకబడిన వర్గాలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. సభ్యులందరి సహకారంతో జిల్లా--320ఈను సేవా కార్యక్రమాల్లో అగ్రస్థానంలో నిలిపి, బహుళ జిల్లాల పరిధిలో ప్రథమ స్థానానికి చేర్చడమే లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం వివిధ క్లబ్‌ల ప్రతినిధులు గవర్నర్ దంపతులను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తొలి ఉప జిల్లా గవర్నర్ సతీష్ కుమార్ కోడె, ద్వితీయ ఉప జిల్లా గవర్నర్ గుడిపూరి వెంకటేశ్వర్ రావు, మాజీ జిల్లా గవర్నర్ మదన్ మోహన్ రేపాల, మాజీ జిల్లా గవర్నర్లు తీగల మోహన్ రావు, జగినీ భీమయ్య, నేతి రఘుపతి, యానాల మోహన్ రెడ్డి, జిల్లా మంత్రివర్గ కార్యదర్శి నిమ్మల పిచ్చయ్య, జిల్లా మంత్రివర్గ ఖజాంచీ యర్రమాద శ్రీనివాస్, జిల్లా వస్తు--సేవల పన్ను సమన్వయకర్త బాచుపల్లి రవీందర్ రావు, మాజీ జిల్లా మంత్రివర్గ ఖజాంచీ గట్టుపల్లి అశోక్ రెడ్డి, వివిధ మంత్రివర్గ సభ్యులు, ప్రాంతీయ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, క్లబ్‌ల అధ్యక్షులు, కార్యదర్శులు, ఆర్థిక కార్యదర్శులు, సీనియర్ సభ్యులు పాల్గొన్నారు.

# అద్దంకి దయాకర్, డా. వెంకట్ నర్సింగ్ రావు బాల్మూర్‌కు "రాష్ట్ర మంత్రి హోదా"

తెలంగాణ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం తెలంగాణ శాసన మండలి ప్రభుత్వ విప్‌లుగా ఉన్న ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, డా. వెంకట్ నర్సింగ్ రావు బాల్మూర్‌లకు రాష్ట్ర మంత్రి హోదా కల్పించింది. ఈ హోదా వారి పదవీకాలం పాటు అమల్లో ఉండనుంది.








# ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట




?? డిజిటల్ సర్వీస్ బుక్ తో పూర్తిగా ఆన్‌లైన్ సేవలు..
??.ఉద్యోగుల కోసం కొత్త హెల్త్ స్కీమ్, క్యాష్ లెస్ వైద్య సేవలు.
??.వేతన సవరణ, ప్రమాద బీమాతో ఉద్యోగులకు మరింత భరోసా.
??.పెండింగ్ బిల్లుల కోసం రూ. 1000 కోట్లు విడుదల..
మీ.
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్



**హైదరాబాద్ :-**

రామన్నపేట మండలం ఇస్కిల్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు బందెల వీరేశ్ గారి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన.,ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు..


# హలో బీసీ..! చలో ఎల్బీ నగర్..!

గౌడ జాతిపై, అలాగే బహుజన యాదవ సమాజానికి చెందిన మాతృసమానురాలు శ్రీమతి ఈశ్వరమ్మ యాదవ్ గారి పట్ల జక్కిడి ప్రభాకర్ రెడ్డి మరియు అతని కుమారుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ నిర్వహిస్తున్న బీసీ ఐక్యత నిరసన కార్యక్రమానికి బీసీ సోదరులు, సోదరీమణులు, గౌడ, యాదవ మరియు ఇతర బీసీ సంఘాల నాయకులు, యువత, ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా మనవి.

?? స్థలం:
శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహం, ఎల్బీ నగర్
?? సమయం:
ఈ రోజు ఉదయం 10:00 గంటలకు

ఈ కార్యక్రమం ద్వారా బీసీ సమాజ ఐక్యత, పరస్పర గౌరవం మరియు ఆత్మగౌరవాన్ని చాటుదాం.

అందరూ తప్పకుండా హాజరై మీ సంఘీభావాన్ని తెలియజేయండి
జై బీసీ..! ?
జై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్..!
డా.సాంబశివగౌడ్ దేశగాని
బీసీ ఉద్యమ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు.



అన్వేషనేత్రం

# ఘనంగా సీతారామచంద్రస్వామి మాస కళ్యాణం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై :14 ( అన్వేషనేత్రం):**

జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీ వేదాంత భజన మందిరంలోని శ్రీ సీతారామచంద్రస్వామి పునర్వసు జన్మ నక్షత్ర సందర్భంగా మంగళవారం మాస కల్యాణం ను దేవాలయ అర్చకులు దరూరి సింగరాచార్యుల ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహములకు పంచామృత అభిషేకం నిర్వహించారు. పట్టు వస్త్రాలు అలంకరింపజేసి, వివిధ రకాల పూలతో అలంకారం చేసి వివిధ రకాల పండ్లతో నైవేద్యం సమర్పించారు. శాస్త్రక్తంగా మాంగల్య దారణతో కళ్యాణ తంతు నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేదాంత భజన మందిరం అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు, కోశాధికారి సోమ అశోక్,భక్తులు ఈగ వెంకటేశ్వర్లు, షీలా శంకర్, సోమ సుమన్, గోదాదేవి, మౌనిక, ప్రసన్న, రేణుక, హేమలత, స్వాతి, అర్చకులు ధరూరి రాఘవాచార్యులు, మందిర మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

# నల్లగొండ విద్యుత్ ఎస్ఈగా అమరబోయిన శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరణ....

## బీసీ సంఘం నేతల అభినందనలు



**నల్లగొండ, జులై 14 ( అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

నల్గొండ విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్‌గా అమరబోయిన శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యుత్ బీసీ సంఘ రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. విద్యుత్ బీసీ సంఘ రాష్ట్ర నాయకుడు మారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్ఈ అమరబోయిన శ్రీనివాస్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు, సిబ్బంది రైతులు, వినియోగదారులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు.విద్యుత్ సమస్యలపై తక్షణమే స్పందించి వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలని, అంతరాయాలను సాధ్యమైనంత వరకు తగ్గించాలని ఆదేశించారు. ప్రజలు, పశువులు, విద్యుత్ శాఖ కార్మికుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ బీసీ సంఘ అధ్యక్షుడు గంజి వెంకన్న, కార్యదర్శి ఊటుకూరి గిరి, అనుసంధాన అధికారి మధు, సహాయ పరిపాలన అధికారి కే. బిక్షపతి, జూనియర్ పరిపాలన అధికారి వి. రవికుమార్, సహాయ డివిజనల్ ఇంజనీర్ శంకరయ్య, జూనియర్ పరిపాలన అధికారి హరి ప్రసాద్, జి. శ్రీనివాస్, సహాయ ఇంజనీర్ ఎస్. హరికృష్ణ, సహాయ ఇంజనీర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది: డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత

**నల్లగొండ, జులై 14 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

శాలిగౌరారం మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో రైతుల సమస్యలను పట్టించుకోలేదని ఆరోపించారు. టీఆర్ఎస్ హయాంలో 10 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేసింది బీఆర్ఎస్ కాదా అని ప్రశ్నించారు. నిరుద్యోగులను కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందని, నల్లగొండ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదని ఆయన ప్రశ్నించారు. డిండి, శ్రీశైలం సొరంగ మార్గం పనులతో పాటు చర్లగౌరారం, కిష్టారంపల్లి, బ్రాహ్మణవెల్లం, శాలిగౌరారం ప్రాంతంలోని అసిఫ్‌నగర్ కాలువ పనులను గత ప్రభుత్వం ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అసిఫ్‌నగర్ కాలువ పరిధిలోని రైతులకు నష్టపరిహారం అందించి పనులను ప్రారంభించిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని, రైతులకు రైతు భరోసా పథకాన్ని అందిస్తున్నారని పేర్కొన్నారు. సన్న వడ్లకు మద్దతు బోనస్, ఐదు లక్షల ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, చేనేత బీమా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని కైలాష్ నేత అన్నారు. 2029లోనూ రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్ నేతల అసమర్థ పాలన వల్ల అభివృద్ధి నిలిచిపోయిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ చేస్తున్న విమర్శలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, పీఏసీఎస్ చైర్మన్ తాళ్లూరి మురళి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చింత ధనంజయ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు తోటకూరి పరుశరామ్, శాలిగౌరారం సర్పంచ్ శేఖర్‌బాబు, ఉపసర్పంచులు పాపారావు, భాషా, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల గోపినాథ్‌తో పాటు నాయకులు పాల్గొన్నారు.



# సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి .. రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం స్థిత ప్రజ్ఞ

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై 14 ( అన్వేషనేత్రం):**

తెలంగాణ రాష్ట్రంలో సీపీఎస్ (కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం స్థిత ప్రజ్ఞ డిమాండ్ చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు లక్కపాక ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జనజాగరణ యాత్ర ను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూలై 11న ప్రారంభమైన జనజాగరణ యాత్ర 33 జిల్లాలు, 119 నియోజకవర్గాల్లో కొనసాగుతోందని తెలిపారు. 207 జాయింట్ యాక్షన్ కమిటీ సంఘాలు,







జాయింట్ స్టాఫ్ కౌన్సిల్, ప్రభుత్వ గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల మద్దతుతో ఈ యాత్ర సాగుతోందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు హిమాచల్ ప్రదేశ్‌లో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించినట్లే తెలంగాణలో కూడా అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినా పాత పెన్షన్ అమలుపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. సుమారు 2.6 లక్షల మంది సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు రాష్ట్రవ్యాప్తంగా శాసనసభ్యులకు వినతిపత్రాలు అందజేస్తున్నామని తెలిపారు.30 ఏళ్ల సేవ అనంతరం కూడా సీపీఎస్ ఉద్యోగులకు రూ.5 వేల నుంచి రూ.6 వేల లోపు మాత్రమే పెన్షన్ వస్తోందని, ఇప్పటికే పదవీ విరమణ పొందిన సుమారు 2,000 మంది ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్ అయిన సీపీఎస్ ఉద్యోగులకు ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్) కింద ఉచిత వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు.అలాగే డీఏ బకాయిలను విడతల వారీగా చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా అందలేదన్నారు. ఉద్యోగుల బకాయిల చెల్లింపుల కోసం ప్రభుత్వం విడుదల చేయనున్న నిధుల్లో సీపీఎస్ ఉద్యోగుల బకాయిలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. అనంతరం తెలిపారు.ఆగస్టు 23న నిర్వహించే "ఛలో హైదరాబాద్ పోస్టర్ను ఆవిష్కరించి ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులందరూ భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీఎస్ సీపీఎస్ ఈ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, జిల్లా కోశాధికారి గుయ్యాని ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ యూసుఫ్, సంయుక్త కార్యదర్శి నారాయణదాసు సతీష్ కుమార్, మామిడి సురేందర్, చిట్యాల సతీష్, సురభి శేఖర్, వీరారెడ్డి, షఫీ, మౌనిష్, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు తంగేళ్ల జితేందర్ రెడ్డి, టి యు టిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మామిడి అరవిందు, ప్రధాన కార్యదర్శి కిషన్ ప్రసాద్, బి సి టి యు రాష్ట్ర అధ్యక్షులు బెల్లంకొండ రామ్మూర్తి, వెంకట్ రెడ్డి, దండుగుల మల్లయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మందుల సామెల్‌కు డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత శుభాకాంక్షలు



**నల్లగొండ, జులై 14 (అన్వేష నేత్రం ప్రతినిధి):**

తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మందుల సామెల్ గారి జన్మదినం సందర్భంగా శాలిగౌరారం మండలంలో నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పున్న కైలాష్ నేత ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామెల్‌కు పున్న కైలాష్ నేత శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని, ఆయురారోగ్యాలతో చిరకాలం కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఎమ్మెల్యే మందుల సామెల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# సరస్వతీ పుత్రికకు 10 వేల ఆర్థిక సాయం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై :14 (అన్వేషనేత్రం ):**

ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో, ప్రతి రంగంలో ప్రతిభ ఉన్న నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సాయం చేయడం అభినందనీయమని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు అన్నారు. జిల్లా కేంద్రంలోని వైట్ హౌస్ లో అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో యాస శృతి సౌజన్యంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతనకల్ లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని సప్పిడి నందినికి 10,000 ఆర్థిక సాయం ను రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారి చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి గారు మాట్లాడుతూ



చదువులో రాణించే వారికి, అన్ని రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న నిరుపేద విద్యార్థులకు ఆర్థిక చేయూతనందించడం హర్షణీయమని అన్నారు. వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. విద్య, వైద్య, క్రీడా, సాంస్కృతిక, సామాజిక రంగాలలో విశేష సేవలందిస్తున్న అక్షర ఫౌండేషన్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ చైర్మన్ యాస రామ్ కుమార్ రెడ్డి, అధ్యక్ష కార్యదర్శులు ఉప్పు నాగయ్య, రుద్రంగి కాళిదాసు సుభాష్ చంద్రబోస్, బత్తిని ఉపేందర్, కాసర్ల సైదులు, గడ్డం వీరబాబు, ధరావత్ వీరా సింగ్, గంగాధర్, పాపయ్య మొదలగు వారు పాల్గొన్నారు.

# సామాజిక చైతన్యానికి గుర్తింపుగా కేశవులుకు గ్రేట్ ఇండియా పార్లమెంట్ అవార్డు: మంత్రి వాకటి శ్రీహరి



**నల్లగొండ, జులై 14 ( అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పిస్తూ, ఓటరు చైతన్య కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్న సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎన్నికల నిఘా కమిటీ జాతీయ ఛైర్మన్ డా. బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ అభినందనీయుడని తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ, క్రీడలు యువజన సంక్షేమ శాఖ మంత్రి వాకటి శ్రీహరి అన్నారు. న్యూఢిల్లీలో కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి రామ్‌దాస్ అతువాలె చేతుల మీదుగా గ్రేట్ ఇండియా పార్లమెంట్ అవార్డు అందుకున్న సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లోని మంత్రి క్వార్టర్స్‌లోని తన నివాసంలో డా. కేశవులు ముదిరాజ్‌ను మంత్రి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటూ ప్రజల్లో సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంచడంతో పాటు సామాజిక చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్న కేశవులకు ఈ పురస్కారం దక్కడం గర్వకారణమన్నారు. విద్యావంతుడైన డా. కేశవులు సాధించిన ఈ గుర్తింపు ముదిరాజ్ సామాజిక వర్గానికి గౌరవాన్ని తీసుకొచ్చిందని పేర్కొన్నారు. సమాజ హితం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఆయన మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జగన్ ముదిరాజ్, తలారి మల్లేశం, పిట్టల శంకర్, తండా కుమార్ గౌడ్, మనీష్ యాదవ్, శివ నేత తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ మేళాలో 340 మందికి కొలువులు

**నల్లగొండ, జులై 14 ( అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

నల్లగొండలో నిర్వహించిన అప్రెంటిస్‌శిప్--ఉద్యోగ మేళా యువతకు ఉపాధి అవకాశాలను చేరువ చేసింది. కోమటిరెడ్డి ప్రతీక్ మెమోరియల్ వృత్తి విద్య జూనియర్ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రధానాచార్యులు శ్రీ ఎ. ఉపేందర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీ ఆర్. దస్రు నాయక్ మాట్లాడుతూ, వృత్తి నైపుణ్యాలకు అప్రెంటిస్‌శిప్ ఎంతో కీలకమని, ఉద్యోగ రంగంలో స్థిరపడేందుకు ఇది మంచి మార్గమని పేర్కొన్నారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను వినియోగించుకుని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు. ఇంటర్మీడియట్ విద్యామండలి ఉద్యోగ మేళాల సమన్వయకర్త శ్రీ నందూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, నల్లగొండలో ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. వృత్తి విద్య పూర్తి చేసిన విద్యార్థులకు ఇది చక్కటి అవకాశమన్నారు. 25 ప్రముఖ సంస్థల ప్రతినిధులు పాల్గొన్న ఈ మేళాలో సుమారు 500 మంది విద్యార్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. వారిలో 340 మందిని సంస్థలు ఎంపిక చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించాయి. కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి. సులోచన రాణి, యాదాద్రి భువనగిరి జిల్లా నోడల్ అధికారి డి. సురేష్ రెడ్డి, కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.






రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 15వ తేదీన హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద సిపిఎం ఆధ్వర్యంలో జరుగు ధర్నా సందర్భంగా సీపీఎం నాగారం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి సీపీఎం మండల కమిటీ సభ్యులు కడియం కుమార్, గుడిపూరీ వెంకటేశ్వర్లు,తంగెళ్ల వెంకన్న మరియు ఎస్ ఎఫ్ ఐ నాయకులు మల్లేష్,శివ లను ముందస్తుగా అరెస్టు చేసిన నాగారం మండల పోలీసులు..

# వికసిత్ భారత్ జీ-రామ్‌జీ అమలులో నల్గొండకు కేంద్ర బృందం ప్రశంసలు

**నల్గొండ, జూలై 14 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

జిల్లాలో వికసిత్ భారత్ జీ–రామ్‌జీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్న జిల్లా యంత్రాంగాన్ని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సంయుక్త కార్యదర్శి లాల్‌చంద్ మా అభినందించారు. పథకం అమలులో ఎదురవుతున్న సాంకేతిక, పరిపాలనా అంశాలను పరిశీలించేందుకు ఆయన నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల కేంద్ర బృందం మంగళవారం జిల్లాలో పర్యటించింది. సంయుక్త కార్యదర్శి లాల్‌చంద్ మా, ఉప కార్యదర్శి రాజీవ్ రాణా, సహాయ సంచాలకురాలు నీతూ సభ్యులుగా ఉన్న బృందం తొలుత జిల్లా కలెక్టర్ బి.




చంద్రశేఖర్‌ను కలెక్టరేట్‌లో కలుసుకుంది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో అమలులోకి వచ్చిన వికసిత్ భారత్ జీ–రామ్‌జీ పథకం అమలుపై దేశవ్యాప్తంగా జిల్లాల్లో పరిశీలన చేపడుతున్నట్లు వారు తెలిపారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా, మండల స్థాయి అధికారులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో లాల్‌చంద్ మా మాట్లాడుతూ, నల్గొండ జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నారని ప్రశంసించారు. కూలీలకు ఒక్కరోజు కూడా పని, వేతనం లేకుండా ఉండకూడదన్నదే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని, పని కోరిన ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. గత పథకంలోని 100 పని దినాలను 125 రోజులకు పెంచినట్లు తెలిపారు. జిల్లాలో కళాజాత బృందాలు, ప్రచార సామగ్రి తదితర మార్గాల ద్వారా పథకంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించడం అభినందనీయమని లాల్‌చంద్ మా అన్నారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారులు, అదనపు కార్యక్రమ అధికారులతో పథకం అమలులో ఎదురవుతున్న సమస్యలు, సూచనలను తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ, సర్పంచ్‌ల నుంచి గ్రామపంచాయతీ కార్యదర్శుల వరకు అందరికీ పథకంపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రత్యేక కళాజాత బృందాల ద్వారా గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో ఉపాధి అవకాశాలు తగ్గి కూలీలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఈ పథకం వారికి ఊరటనిస్తోందని, వర్షాభావ ప్రాంతాల్లో జీవనోపాధి కల్పించడంలో కీలకంగా ఉపయోగపడుతోందని పేర్కొన్నారు. రాష్ట్ర వికసిత్ భారత్ పథకం ప్రాజెక్టు అధికారి మురళి రాష్ట్ర, జిల్లా గణాంకాలను కేంద్ర బృందానికి వివరించారు. సమావేశంలో పలువురు మండల అభివృద్ధి అధికారులు, అదనపు కార్యక్రమ అధికారులు మాట్లాడుతూ పని దినాల పెంపు, అదనపు పనులకు అవకాశం కల్పించడాన్ని కూలీలు స్వాగతిస్తున్నారని తెలిపారు. స్థానిక నిర్మాణ పనులను కూడా పథకంలో చేర్చాలని, ఉద్యానవనాలు, బావుల వంటి పనులకు అమలులో ఉన్న రూ.2 లక్షల పరిమితిని తొలగించాలని కోరారు. తొలి బిల్లు చెల్లింపుల అనంతరమే రెండో బిల్లును నమోదు చేసే నిబంధన వల్ల జాప్యం జరుగుతోందని, చెల్లింపులు వేగవంతం అయ్యేలా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేయాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. కూరగాయల పందిళ్లు, అంగన్‌వాడీ భవనాల మరమ్మతులను కూడా పథకంలో చేర్చాలని, వికలాంగులకు అదనపు పని




దినాలు కల్పించడంతో పాటు సామూహికంగా పనులు చేపట్టే అవకాశం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ సంయుక్త కమిషనర్ శేషు, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేఖర్‌రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి శంకర్ నాయక్, పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజినీర్ గిరిధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వికసిత్ భారత్ జీ–రామ్‌జీ పథకంపై రూపొందించిన గోడపత్రికలను ఆవిష్కరించారు.




# తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు జన్మదిన వేడుకలు ఘనంగా - - ప్రజాసేవే నా జీవిత లక్ష్యం









**నల్లగొండ, జులై 14 (అన్వేషనేత్రం న్యూస్) :**

తుంగతుర్తి నియోజకవర్గ ప్రజల అభిమానాన్ని చూరగొన్న తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తుంగతుర్తి శాసనసభ్యులు శ్రీ మందుల సామేలు జన్మదిన వేడుకలు ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే మందుల సామేలు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ, "ప్రజలు నాపై ఉంచిన విశ్వాసమే నాకు అతిపెద్ద బహుమతి. ప్రజాసేవను రాజకీయాల కంటే బాధ్యతగా భావించి నిరంతరం పనిచేస్తాను. తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధికి, ప్రతి గ్రామ అభ్యున్నతికి, యువతకు ఉపాధి అవకాశాలు, రైతుల సంక్షేమం, మహిళల సాధికారత, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం మరింత అంకితభావంతో కృషి చేస్తాను. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజల ఆశయాలను నెరవేర్చడమే నా లక్ష్యం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు ఆయనకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగగా, కార్యకర్తలు జై కాంగ్రెస్, జై తెలంగాణ నినాదాలతో సందడి చేశారు.

# తిరుమలగిరిలో ఘనంగా ఎమ్మెల్యే మందుల సామేలు జన్మదిన వేడుకలు

**నల్లగొండ, జులై 14 (అన్వేషనేత్రం న్యూస్):**

తిరుమలగిరి: తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు జన్మదిన వేడుకలు తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యకర్తల సందడి, శుభాకాంక్షల మధ్య వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. ఈ





సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అభిమానులు, కార్యకర్తలతో కలిసి జన్మదిన వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల ఆశీస్సులు తనకు మరింత బాధ్యతను పెంచాయని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలు, సామాజిక న్యాయం, సమానత్వ సూత్రాలకు కట్టుబడి ప్రజాసేవను కొనసాగిస్తానని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం, సంక్షేమం వంటి రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని అన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కరించేందుకు నిరంతరం అందుబాటులో ఉంటానని, ప్రతి కుటుంబ అభ్యున్నతికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.








RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక

# ఆట



# రొనాల్డో ప్రపంచ రికార్డ్ నమోదు

పోర్చుగల్ సాకర్ దిగ్గజం 41ఏళ్ల క్రిస్టియానో ??రొనాల్డో నయా హిస్టరీ క్రియేట్ చేశాడు. 2026 ఫిఫా ప్రపంచ కప్ 'రౌండ్ ఆఫ్ 32'లో క్రొయేషియాతో జరిగిన మ్యాచ్‌లో పోర్చుగల్ 2–1 తేడాతో విజయం సాధించింది. ఈ క్రమంలోనే రొనాల్డో ఫిఫా టోర్నమెంట్ చరిత్రలో కీలక రికార్డును కూడా నెలకొల్పాడు. టొరంటో వేదికగా శుక్రవారం తెల్లవారుజామున పోర్చుగల్ – క్రొయేషియా మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్?లో బరిలోకి దిగడంతోనే రొనాల్డో అరుదైన ఘనత సాధించాడు. ఫిఫా చరిత్రలో నాకౌట్ మ్యాచ్ ఆడిన అత్యంత పెద్ద వయస్కుడిగా రికార్డు కొట్టాడు. నేటికి రొనాల్డో వయసు 41ఏళ్ల 147 రోజులు. అంతేకాకుండా ఈ మ్యాచ్?లో అతడు ఓ గోల్ సాధించాడు. సెకండ్ హాఫ్?లో 68వ నిమిషంలో పెనాల్టీ కిక్? ద్వారా ??రొనాల్డో గోల్ కొట్టాడు. దీంతో ఫిఫా హిస్టరీలో నాకౌట్ మ్యాచ్?ల్లో గోల్ సాధించిన అత్యంత పెద్ద వయస్కుడిగానూ రొనాల్డో సరికొత్త రికార్డు నెలకొల్పాడు. అంతకుముందు ఈ రికార్డు పోర్చుగల్ ఆటగాడు పేపే పైన ఉంది. అతడు 39ఏళ్ల 283 రోజుల వయసులో 2022 ప్రపంచకప్‌లో స్విట్జర్లాండ్‌పై గోల్ చేశాడు. దీంతో ఈ మ్యాచ్?కు ముందు పేపే పైనే ఈ రికార్డు కొనసాగుతూ వచ్చింది. తాజాగా దాన్ని రొనాల్డో బ్రేక్ చేశాడు. అయితే ఓవరాల్?గా ఫిఫా ప్రపంచ కప్ చరిత్రలో గోల్ చేసిన అత్యంత పెద్ద వయస్కుడిగా మాత్రం రోజర్ మిలా (కామెరూనియన్) కొనసాగుతున్నారు. అతడు 42ఏళ్ల 39 రోజుల వయస్సులో 1994 ఫిఫా ప్రపంచ కప్‌లో రష్యాపై గోల్ కొట్టాడు. ఫిఫా ప్రపంచ కప్ నాకౌట్ మ్యాచ్‌లో గోల్ సాధించడం రొనాల్డోకు ఇదే తొలిసారి కావడం విశేషం. అతడు అంతకుముందు ఫిఫాలో అనేక గోల్స్ చేసినా, కీలకమైన నాకౌట్ మ్యాచ్?ల్లో మాత్రం గోల్ కొట్టలేదు. తాజా మ్యాచ్?తో రొనాల్డో కెరీర్?లో ఆ లోటు కూడా తీరిపోయింది. ఇక ప్రస్తుత వరల్డ్?కప్?లో రొనాల్డోకు ఇది మూడో గోల్. గ్రూప్ స్టేజ్?లో అతడు ఉజ్బెకిస్థాన్‌పై రెండు గోల్స్ చేశాడు. అలాగే ఓవరాల్?గా ఫిఫాలో రొనాల్డోకు ఇది 15వ గోల్. కెరీర్ చివరిదశలో ఉన్న రొనాల్డో ఈ వరల్డ్?కప్ ముగిసేలోపే రిటైర్మెంట్ ఇచ్చేస్తాడని ప్రచారం మొదలైంది. పైగా దీనిపై తన నిర్ణయాన్ని ఈ వరల్డ్?కప్?లోనే ప్రకటిస్తాడని రొనాల్డో సోదరి ఈ మ్యాచ్?కు ముందు సోషల్ మీడియాలో ఓ పోస్టు షేర్ చేసింది. దీంతో అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది. అయితే మ్యాచ్ ముగిసిన తర్వాత రొనాల్డో ఈ ప్రచారంపై స్పందించాడు. తొందరపడి ఎప్పుడూ తాను నిర్ణయాలు తీసుకోనని స్పష్టం చేశాడు.


# రీఎంట్రీ ఇవ్వనున్న సంజూ శాంసన్!

టీ20 ప్రపంచకప్ గెలిచిన జోష్‌లో ఉన్న భారత్‌కు యూకే పర్యటన తీవ్ర నిరాశను మిగిల్చింది. వరుస ఓటములతో సతమతమవుతున్న వేళ, జట్టులోకి ప్రపంచకప్ హీరో సంజూ శాంసన్‌ను తిరిగి తీసుకోవాలనే డిమాండ్ ఊపందుకుంది. భారత జట్టు 2026 టీ20 ప్రపంచకప్ గెలిచిన తర్వాత ఆడిన నాలుగు మ్యాచ్‌లలో ఒక్కటంటే ఒక్కటి కూడా గెలవకపోవడం అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది. ఐర్లాండ్, ఇంగ్లాండ్ చేతుల్లో టీమిండియా వరుసగా పరాజయాలు చవిచూసింది. ఈ క్రమంలోనే ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టీ20లో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి చోటు కల్పించడం కోసం, ఏకంగా ప్రపంచకప్‌లో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా నిలిచిన సంజూ శాంసన్‌పై వేటు వేశారు. కేవలం మూడు ఇన్నింగ్స్‌లలో విఫలమయ్యాడనే కారణంతో భారత్‌కు మూడో ప్రపంచకప్ అందించిన స్టార్ ఆటగాడిని పక్కన పెట్టడంపై ఇప్పుడు సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుత భారత తుది జట్టును పరిశీలిస్తే అగ్ర వరుసలోని ఏడుగురు బ్యాటర్లలో అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ, అక్షర్ పటేల్, శివమ్ దూబే ఇలా ఏకంగా ఆరుగురు ఎడమచేతి వాటం ఆటగాళ్లే ఉన్నారు. ఒకే శైలి కలిగిన ఆటగాళ్లు వరుసగా ఉండటం వల్ల ప్రత్యర్థి బౌలర్లకు లైన్ అండ్ లెంగ్త్ మార్చాల్సిన అవసరం లేకుండా పోతోంది. ఇది బౌలర్ల పనిని మరింత సులువు చేస్తోంది. ఈ తరుణంలో కుడిచేతి వాటం కలిగిన సంజూ శాంసన్‌ను జట్టులోకి తీసుకుంటే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుంది. మిడిల్ ఆర్డర్‌లో సమతుల్యత వస్తుంది. రెండో టీ20కి ముందు తిలక్ వర్మపై వేటు పడుతుందని భావించినప్పటికీ, అతను 11 బంతుల్లో 24 పరుగులు చేసి జట్టుకు మంచి ముగింపునిచ్చాడు. దీంతో ఇప్పుడు అందరి కళ్లు ఇషాన్ కిషన్‌పైనే పడ్డాయి. ఈ పర్యటనలో ఇషాన్ ప్రదర్శన దారుణంగా ఉంది. ఐర్లాండ్‌తో జరిగిన రెండు మ్యాచ్‌లలో కేవలం 13 పరుగులు చేసిన ఇషాన్, ఇంగ్లాండ్‌పై ఆడిన రెండు మ్యాచ్‌లలో 49 పరుగులు మాత్రమే చేశాడు. ముఖ్యంగా రెండో టీ20లో అతను 40 బంతుల్లో 49 పరుగులు చేసినప్పటికీ, అతని నెమ్మదైన బ్యాటింగ్ (122 స్ట్రైక్ రేట్) వల్ల మిడిల్ ఓవర్లలో భారత్ వెనుకబడి మ్యాచ్‌ను చేజార్చుకోవాల్సి వచ్చింది. పిచ్‌పై బంతి కాస్త స్వింగ్ అయినా, బౌన్స్ అయినా ఇషాన్ కిషన్ తీవ్రంగా ఇబ్బంది పడుతున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అతను అంతర్జాతీయ టీ20లలో సాధించిన 1390 పరుగులలో ఏకంగా 1100 పరుగులు భారతదేశంలోని ఫ్లాట్ పిచ్‌లపైనే వచ్చాయి. ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఐర్లాండ్ వంటి దేశాలలో అతని స్ట్రైక్ రేట్ మరియు సగటు చాలా పేలవంగా ఉంది. ప్రస్తుత యూకే పర్యటనలో మూడో స్థానంలో ఆడుతున్న ఇషాన్ నాలుగు మ్యాచ్‌లలో కలిపి కేవలం 62 పరుగులు మాత్రమే చేసి ఘోరంగా విఫలమయ్యాడు. ఒకవేళ గంభీర్ కఠిన నిర్ణయం తీసుకుని ఇషాన్ కిషన్‌ను పక్కన పెడితే, సంజూ శాంసన్ నేరుగా మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చే అవకాశం ఉంది. సంజూకు అంతర్జాతీయ క్రికెట్‌లోనే కాకుండా, ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున మూడో స్థానంలో ఆడి భారీగా పరుగులు (3096) సాధించిన అనుభవం ఉంది. సంజూ జట్టులోకి వస్తే వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మ ఓపెనర్లుగా కొనసాగుతారు మరియు ఇషాన్ కిషన్ బెంచ్‌కే పరిమితం కాక తప్పదు.





RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక



# సినిమా
CINEMA



# అఖిల్‌కు హిట్ ఇమ్మని శ్రీవారిని కోరుకున్నా

తిరుమల శ్రీవారి దర్శనానికి ఎప్పుడెళ్లినా తాను ఏం కోరుకోనని.. కానీ, ఇటీవల వెళ్లినప్పుడు మాత్రం అఖిల్‌కు మంచి హిట్ ఇవ్వమని కోరుకున్నట్లు నాగార్జున తెలిపారు. అఖిల్ హీరోగా మురళీ కిషోర్ అబ్బూరి తెరకెక్కించిన 'లెనిన్' తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం నిర్వహించిన సక్సెస్ మీట్‌లో నాగార్జున మాట్లాడుతూ.. అఖిల్‌కు విజయాన్ని ఇవ్వాలనే ఏకైక లక్ష్యంతో టీమ్ అంతా కలిసి కట్టుగా వర్క్ చేసిందన్నారు. సినిమాకు అడగ్గానే వాయిస్ ఓవర్ ఇచ్చిన మా పెద్దబ్బాయ్ తారక్‌కు ధన్యవాదాలు. సరిగ్గా ఏడాది క్రితం 'తండేల్' సక్సెస్‌మీట్‌కు వచ్చాను. ఇప్పుడు 'లెనిన్' ఈవెంట్.. నాగచైతన్య, అఖిల్ ఇద్దరూ నాకు రెండు కళ్లు. 'లెనిన్' దర్శకుడు మురళీ కిషోర్, ఎడిటర్ నవీన్ ఇద్దరూ పనిరాక్షసులు. భాగ్యశ్రీ సినిమాకు ప్రత్యేక ఆకర్షణ. ఈ చిత్రాన్ని అంగీకరించినందుకు ఆ అమ్మాయికి థాంక్స్ చెప్పాలి. సినిమా విడుదలకు ముందు రోజు రాత్రి భాగ్యశ్రీ ఫోన్ చేసి టెన్షన్ పడింది. తాను ఎంతో కష్టపడుతున్నాననీ కానీ, సరైన గుర్తింపు రావట్లేదని బాధపడింది. 'కష్టానికి తగిన ప్రతిఫలం కచ్చితంగా వస్తుందని చెప్పా. అదే నిజమైంది. ఈ సినిమా విజయంలో నాగవంశీ ముఖ్యపాత్ర పోషించారని టీమ్‌కు థాంక్స్ చెప్పారు. ఇక అఖిల్ గురించి మాట్లాడుతూ.. ఏది అనుకున్నా దాన్ని కచ్చితంగా సాధించాలనే తపన చిన్నప్పటి నుంచి ఉంది. ఎంతో ఎనర్జిటిక్‌గా ఉంటాడు. ఇప్పటి వరకూ ప్రతి సినిమాకు వందశాతం న్యాయం చేశాడు. కానీ, హిట్ కొట్టలేకపోయాడు. 'లెనిన్'తో సరైన హిట్ పడింది. ఈ సినిమాకు ముందు ఒక ప్రమాదంలో అఖిల్ చేతికి దెబ్బతగిలింది. చాలా రోజులు చేయి పనిచేయలేదు. మళ్లీ మాములుగా వస్తుందా లేదా అని అందరం టెన్షన్ పడ్డాం. ఆ సమయంలో అఖిల్‌లో చాలా మార్పు వచ్చింది. దేని గురించైనా నిదానంగా ఆలోచించడం నేర్చుకున్నాడు. అదే సమయంలో పెళ్లి అయింది. వాడికంటూ ఓ తోడు వచ్చింది. గుడ్ టైం ప్రారంభమైందనిపించిందని చెప్పారు.

# భాగ్యశ్రీ బోర్సే ..భావోద్వేగం

'లెనిన్'లో అఖిల్‌కు జోడీగా భారతి పాత్రలో నటించి ఆకట్టుకున్నారు నటి భాగ్యశ్రీ బోర్సే. ఈ సినిమా కోసం టీమ్ ఎంతో కష్టపడిందని ఆమె తెలిపారు. తాజాగా ఈ చిత్రం సక్సెస్‌మీట్‌లో భాగ్యశ్రీ మాట్లాడుతూ.. తన అభిమానులు తనను నిరంతరం ప్రోత్సహిస్తూనే ఉన్నారని ఈ చిత్రబృందంతో పాటు వాళ్లందరి వల్లే తాను ఈ స్థాయిలో ఉన్నానని ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. హైదరాబాద్ తనకు కర్మభూమి అని చెప్పారు.




# తండ్రిని హత్తుకున్న అఖిల్

అఖిల్ మూవీ హిట్ అయితే చూడాలని ఆశగా ఎదురుచూసిన అక్కినేని అభిమానుల కల నెరవేరింది. ఆయన కథానాయకుడిగా మురళీ కిశోర్ అబ్బూరు దర్శకత్వంలో రూపొందిన రూరల్ యాక్షన్ డ్రామా 'లెనిన్'. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ మంచి టాక్‌ను సొంతం చేసుకుంది. ముఖ్యంగా అఖిల్ నటన, ద్వితీయార్ధంలో వచ్చే ట్విస్ట్‌లు ప్రేక్షకులను అలరిస్తున్నాయి. ఈ సందర్భంగా అన్నపూర్ణ స్టూడియోస్ సక్సెస్ సెలబ్రేషన్స్ జరిగాయి. చిత్ర బృందం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంది. ఈ సందర్భంగా తండ్రి నాగార్జున పాదాలకు నమస్కరించిన అఖిల్.. ఆయన్ను గట్టిగా హత్తుకుని భావోద్వేగానికి గురయ్యారు.



Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434